# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 18 జూలై 2023


## 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### - ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**దువ్వూరు, జులై 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామ సమీపంలో ఉన్న కుందూ నది ఒడ్డున గడ్డిపొదల మాటున దాచి ఉంచిన 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు మైదుకూరు అర్బన్ సీఐ చలపతి తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ముందుగా రాబడిన సమాచారం మేరకు జిల్లెల్ల సమీపాన దాడులు చేశామని ఈ దాడుల్లో 12 దుంగలతో పాటు గొడ్డలు, 3 పట్టుడు రాళ్లతో పాటు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన వెంకటరమణ, దువ్వూరు మండలం దాసరిపల్లెకు చెందిన పెద్దఓబులేసు, కలసపాడు మండలానికి చెందిన భాస్కర్‌రావులను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో పురోగతి సాధించినందుకు ఎస్పీ అన్బురాజన్ సీఐ, దువ్వూరు ఎస్సై శ్రీనివాసులును అభినందించినట్లు తెలిపారు.

## అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పాములూరులో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

**వేంపల్లె, జూలై 17, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాములూరులో సోమవారం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పనుల నిమిత్తం మండల స్థాయిలో కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామ స్థాయిలోనే అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేలా సీఎం జగన్‌మో హన్‌రెడ్డి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు తదితర వాటిని స్థానికంగానే ఏర్పాటు చేశారన్నారు. ఉపాధి అవకాశాలు, పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు ఎంపీకి వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, వైకాపా కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# రాజంపేటను శాసిస్తున్న ఆ రెండు సామాజిక వర్గాలు..!

### - రానున్న ఎన్నికల్లో ఈ రెండు కులాల మధ్య పోరు తప్పదేమో!

### - 1952, 1955లలో ద్విసభ్య నియోజకవర్గంగా ఎన్నికలు

### - డీ లిమిటేషన్ ప్రక్రియతో 30 శాతం పైగా పెరిగిన ఓటరు

### - రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ముఖచిత్రం

**(అన్నమయ్య ప్రతినిధి – ప్రభాతవార్త)**

ఫ్యాక్షన్ సంస్కృతికి పూర్తి భిన్నంగా ప్రశాంతతకు ఆలంబనగా నిలుస్తూ వస్తున్న నియోజకవర్గం రాజంపేట. ఇక్కడ హత్యలు, ప్రతిహత్యలు, విమర్శలు, ప్రతి విమర్శల శాతం చాలా తక్కువ. కులాలు, వర్గాలకే ఇక్కడి ప్రజలు పార్టీల కంటే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. దీనిని అనుసరించే ప్రధానపక్షాలు కూడా కులాలు ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుపుతూ వస్తున్నారు. ఉప ఎన్నికలతో కలుపుకుంటే రాజంపేట అసెంబ్లీకి 18వ మారు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటివరకు 17 మార్లు రాజంపేట శాసనసభకు ఎన్నికలు జరిగాయి. 1952, 1955 లలో ద్విసభ్య నియోజకవర్గంగా రాజంపేట ఉంది. 1955 నుండి ఇప్పటివరకు 2009లో మినహాయించి ఈ నియోజకవర్గంలో బలిజ వర్సెస్ రెడ్డి సామాజిక వర్గాల మధ్యే పోరు జరుగుతూ వస్తుంది. ఇప్పటివరకు 17 మార్లు ఎన్నికలు జరుగగా రెడ్డి సామాజిక వర్గం నుండి 11 మార్లు, బలిజ సామాజిక వర్గం నుండి 6 మార్లు అభ్యర్థులు ఎన్నికవ్వడం జరిగింది. మొత్తంగా తీసుకుంటే ఈ రెండు సామాజిక వర్గాలే ఈ నియోజకవర్గాన్ని శాసిస్తూ వస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో కూడా ఇతర సామాజిక వర్గాలు పోటీ పడుతున్నా ఈ రెండు సామాజిక వర్గాల మధ్యే పోరు తప్పేలా లేదు. మొట్టమొదటి సారిగా 1952లో రెడ్డి సామాజిక వర్గం నుండి పంజం నరశింహారెడ్డి, 1955లో బలిజ సామాజిక వర్గం నుండి పోతురాజు పార్థసారధిలు రాజంపేట ద్విసభ్య నియోజకవర్గంగా ఉండిన రాజంపేట నుండి శాసనసభకు ఎన్నికయ్యారు. అప్పటి నుండి మొదలైన బలిజ వర్సెస్ రెడ్డి సామాజిక వర్గాల మధ్య పోరు ఇప్పటికీ కొనసాగుతూ వస్తుంది. ముఖ్యంగా కొండూరు మారారెడ్డి, బండారు రత్నసబాపతి కుటుంబాలదే దశాబ్దాల పాటు హవా కొనసాగింది. కొండూరు, బండారు కుటుంబాలే ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో అత్యధికమార్లు విజయం సాధించిన కుటుంబాలుగా చెప్పవచ్చు. ఈ రెండు వర్గాల మధ్య పోరు రసవత్తరంగా సాగిందని చెప్పవచ్చు. అయితే ఓడలు బళ్లు అవుతాయి, బళ్లు ఓడలు అవుతాయన్న సామెత రాజకీయాల్లో స్పష్టంగా కనిపిస్తూనే ఉంటుంది. ఒకప్పుడు నియోజకవర్గాలను శాసించిన నేతలు జాడే నేడు కనిపించని పరిస్థితులు రాజంపేట రాజకీయాల్లో సర్వసాధారణంగా మారుతూ వస్తుంది. అయితే నేతలు మారుతున్నా బలిజ వర్సెస్ రెడ్డి సామాజిక వర్గాల మధ్య పోరు మాత్రం మారడం లేదు. 2009లో డీ లిమిటేషన్ ప్రక్రియతో అప్పటివరకు రాజంపేట నియోజకవర్గంలో ఉండిన పెనగలూరు మండలం రైల్వేకోడూరు నియోజకవర్గంలోకి వెళ్ళింది. దీంతో ఈ మండలానికి చెందిన కొండూరు కుటుంబం హవా రాజంపేట నియోజకవర్గం నుండి రైల్వేకోడూరు నియోజకవర్గానికి వెళ్ళిపోయింది. 1995 ఎన్నికల్లో చివరిసారిగా శాసనసభకు ఎన్నికైన బండారు రత్నసబాపతి మృతిలో ఆ కుటుంబం హవా కూడా రాజంపేట రాజకీయాల్లో కనుమరుగైంది. కొండూరు కుటుంబం నుండి కొండూరు మారారెడ్డి ఒక మారు, కొండూరు ప్రభావతమ్మ 4మార్లు, బండారు కుటుంబం నుండి బండారు రత్నసబాపతి మూడు మార్లు రాజంపేట శాసనసభకు ఎన్నికయ్యారు. డీ లిమిటేషన్ ప్రక్రియకు ముందు రాజంపేట నియోజవర్గంలో రాజంపేట మండలంతో పాటు నందలూరు, పెనగలూరు, ఒంటిమిట్ట మండలాలతో పాటు, గోపవరం మండలంలోని కొంతభాగం రాజంపేట నియోజకవర్గంలో ఉండేది. ప్రస్తుతం డీ లిమిటేషన్ ప్రక్రియ తరువాత 30 శాతం ఓట్లు పెరిగి ఈ నియోజకవర్గంలో రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం, వీరబల్లి, సుండుపల్లి మండలాలు చేరాయి. ఈ నియోజకవర్గ చరిత్ర తీసుకుంటే 1952లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున పంజం నరశింహారెడ్డి(రెడ్డి) 1955లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున పోతురాజు పార్థసారధి(బలిజ), 1962లో స్వతంత్ర పార్టీ తరపున కొండూరు మారారెడ్డి (రెడ్డి), 1962లో ఇండిపెండెంట్‌గా బండారు రత్నసబాపతి(బలిజ), 1972లో స్వతంత్ర పార్టీ తరపున తిరిగి బండారు రత్నసబాపతి(బలిజ), 1974లో జై ఆంధ్ర ఉద్యమం కోసం శాసనసభ్యత్వానికి బండారు రత్నసబాపతి రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున కొండూరు ప్రభావతమ్మ (రెడ్డి) 1978, 1983లలో వరుసగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున కొండూరు ప్రభావతమ్మ శాసనసభకు ఎన్నికయ్యారు. 1985లో తెలుగుదేశం పార్టీ తరపున బండారు రత్నసబాపతి (బలిజ), 1989లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున కశిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి (రెడ్డి), 1994, 1999లతో వరుసగా తెలుగుదేశం పార్టీ తరపున పసుపులేటి బ్రహ్మయ్య(బలిజ), 2004లో తిరిగి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున కొండూరు ప్రభావతమ్మ (రెడ్డి), 2009, 2012లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆకేపాటి అమర్‌నాథరెడ్డి(రెడ్డి), 2014లో తెలుగుదేశం పార్టీ తరపున మేడా వెంకట మల్లికార్జునరెడ్డి (రెడ్డి), 2019లో తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మేడా వెంకట మల్లికార్జునరెడ్డి(రెడ్డి) ఎన్నికవ్వడం జరిగింది. 2009 ఎన్నికలు మినహాయించి ఈ శాసనసభ స్థానంలో రెడ్డి వర్సెస్ బలిజ సామాజిక వర్గాల మధ్యే పోరు సాగుతూ ఏదో ఒక వర్గం అభ్యర్థి విజయం సాధిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గం శాసనసభ్యులుగా రెడ్డి సామాజిక వర్గం నుండి మేడా వెంకట మల్లికార్జునరెడ్డి ఉండగా, విపక్ష తెలుగుదేశం పార్టీ తరపున బలిజ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్రాయులున్నారు. 2019 ఎన్నికల్లో ఈ ఇద్దరు పోటీ పడడం జరిగింది. తిరిగి వీరిద్దరు రానున్న ఎన్నికల్లో పోటీ పడేందుకు సిద్ధపడుతున్నారు. కాగా ప్రస్తుతం బత్యాల చంగల్రాయులుకు అభ్యర్థిత్వం విషయంలో ఈ మారు ఇతర వర్గాల నుండి పోటీ వాతావరణం నెలకొని ఉంది. కారణాలు ఏమైనా బత్యాల చంగల్రాయులుకు నియోజకవర్గంలో రాజకీయాల్లో సర్వసాధారణంగా ఉండే ప్లస్‌లు, మైనస్‌లున్నాయి. మైనస్‌లను అధిగమించిన వారే రాజకీయాల్లో రాణిస్తారనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో మైనస్‌లను బత్యాల చంగల్రాయులు రానున్న రోజుల్లో ఏ విధంగా అధిగమిస్తారన్న దానిపై ఆయన రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంది.



మేడా వెంకట మల్లికార్జునరెడ్డి, బత్యాల చంగల్రాయులు

## ప్రజలపై నమ్మకమే జగనన్న భరోసా : జడ్పీ ఛైర్మన్



మున్సిపల్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి

**రాజంపేట అర్బన్, జులై 17 ప్రభాతవార్త**

దేశంలోనే ఇతర రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శవంతంగా మారాయని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అంకితభావంతో అందిస్తున్న సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి మరలా అధికారం వస్తుందని పేర్కొన్నారు. ప్రజలపై ఉన్న నమ్మకమే ఎన్నికల్లో జగన్‌కున్న భరోసా అని అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా అడిగిన వెంటనే ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న దాఖలాలు లేవన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా అవసరమైన సర్టిఫికెట్లను తెలుసుకుని తక్షణం అందిస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. రాజంపేట మున్సిపాలిటిలో వైఎస్ హయాంలోనే ఫ్లైఓవర్ బ్రిడ్జి, అన్నమయ్య ప్రాజెక్టు నుంచి మంచినీటి పథకం అందించడం జరిగిందన్నారు. ప్రజలు జగనన్నకు వచ్చే ఎన్నికల్లో అండగా నిలబడాలని కోరారు. మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్నిరకాల పత్రాలను వెంటనే మున్సిపాలీటి పరిధిలోని సచివాలయాల ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు పోలా వెంకటరమణారెడ్డి, సనిశెట్టి నవీన్‌కుమార్, న్యామతుల్లా, పెంచలయ్యానాయుడు, వడ్డె రవణమ, కృష్ణారావు, రమేష్‌నాయుడు, రమణ, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, పోలి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు, యువతకు కష్టాలు తీరాలంటే టిడిపిని గెలిపించుకుందాం

### ఐకమత్యంతో రాచమల్లు కోటను కూలుద్దాం



టంగుటూరులో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**రాజుపాలెం, జూలై17, ప్రభాతవార్త.**

రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టిని గెలిపించుకోవాలని, మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా అయితేనే ఎన్నో నష్టాలపాలైన రైతనకు కష్టాలెదుర్కోంటున్న యువతకు న్యాయం జరుగుతుందని ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రారంభమైన చైతన్య బస్సు రథయాత్ర మండల పరిధిలోని కొర్రపాడు,రాజుపాళెం,అయ్యవారిపల్లె గ్రామాలమీదుగాసాగి చివరికి టంగుటూరు గ్రామంలో పెద్ద సంఖ్యలో హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో అట్టహాసంగా గొప్పబహిరంగసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో వెనక్కి నెట్టాడని,తాను తనవారు ఎమ్మెల్యేలు, మంత్రులు బాగా అబివృద్ధి చెందారని ఎద్దేవ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర అన్నావు ఎక్కడిచ్చావు చూపాలని,యువతకు ఉద్యోగాలని చెప్పి ఒక్క పరిశ్రమ నెలకోల్పలేదు ఉద్యోగాలు చూపలేదు పరిపాలన చేతగాని నాయకులు మాటలతో ప్రజలను మభ్యపెట్టటం తప్ప ఏమిలేదన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు అరాచక పాలన,అన్యాయంతో కట్టుకున్న రాచరికపు కోటను టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తల సమిష్టి కృషితో కూల్చి తీరుతామన్నారు. జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి మాట్లాడుతూ జగన్‌లాంటి నాయకున్ని ఎందుకు ఎన్నుకున్నామా అని రాష్ట్రప్రజలు చింతిస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయాని సాగనంపటానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. అప్పులు తెస్తూ అభివృద్ధి అంటూ మోసగించటం జగన్‌కే చెల్లు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాలవరదరాజులరెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, పురుగు మందులు వలన రైతులు (మిగతా IIవ పేజీలో)

# రణరంగంగా మారిన స్మార్ట్ సిటీ వెంచర్

జగనన్న స్మార్ట్ సిటీ కాలనీని అడ్డుకుంటున్న ప్రజలు

జాతీయ రహదారిపై నిరసన

పోలీసులకు, ప్రజలకు మధ్య ఘర్షణ

తీవ్రస్థాయికి చేరిన స్మార్ట్ సిటీ వ్యవహారం



జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న మహిళలు.ఆందోళనకు దిగిన మహిళ. ఆందోళనకారులతో చర్చలు జరుపుతున్న పోలీసులు.

**బద్వేలు, జులై 17 ప్రభాతవార్త :**

పట్టణంలోని నెల్లూరు రోడ్ జాతీయ రహదారి పక్కనే ఉన్న సత్యా టౌన్‌షిప్ వెనుక భాగంలో జగనన్న స్మార్ట్ సిటీ కోసం ఏర్పాటుచేస్తున్న భూములపై రగడ మొదలైంది. మడకలవారిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన దళితులకు ఏక్సా పర్మిషన్ క్రింద అనుమతులు ఇచ్చారని, కానీ బాధితులకు ఎలాంటి న్యాయం చేయకుండా జగనన్న స్మార్ట్ సిటీ కోసం భూములు లాక్కోవడంతో ఆందోళనకు దిగారు. సోమవారం తెల్లవారుజామున బద్వేలు రూరల్ పోలీసులు ముఖ్యమైన నలుగురు నాయకులను అరెస్ట్ చేసి రహస్య ప్రాంతానికి తరలించారు. దీంతో ఒక్కసారిగా మహిళలు తెల్లవారుజాము నుండి జాతీయ రహదారిపై ముళ్ల కంప, టైర్లతో నిరసన తెలిపారు. దీంతో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని చెదరగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ మహిళలు తిరగబడ్డారు. రూరల్ సీఐ హనుమంత్ నాయక్, ఎస్ఐ చంద్రశేఖర్ ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేయగా పోలీసులకు, మహిళలకు మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. మహిళలను కొడతారా అంటూ పోలీసులపైనే తిరగబడ్డారు. న్యాయం కోసం పోరాటం చేయడమే కాకుండా నలుగురిని అరెస్ట్ చేసి ఎక్కడ పెట్టారని పోలీసులను నిలదీశారు. ఇంత రహస్యంగా తెల్లవారుజామున అరెస్ట్ చేసి తీసుకెళ్ళాల్సిన నేరం ఏమి చేశారని, మా వాళ్లు వచ్చేంత వరకూ నిరసన తెలుపుతామని జాతీయ రహదారిపై నిరసనకు దిగడంతో పోలీసులు చాకచక్యంగా చెదరగొట్టే ప్రయత్నాలు చేశారు. ముళ్ల కంపలతో, టైర్లతో నిరసన తెలుపుతూ ఆందోళన ఉధృతం చేశారు. దీంతో ప్రత్యేక పోలీసు బలగాలు రంగప్రవేశం చేయడంతో పోలీసులకు, ఆందోళనకారుల మధ్య చాలా సేపు తోపులాట జరిగింది. తోపులాటలో మహిళలు కిందపడిపోవడంతో పోలీసులపైనే తిరగబడ్డారు. చివరకు ఆందోళనకారులందరినీ చెదరగొట్టి జాతీయ రహదారిపైన ఎలాంటి ట్రాఫిక్ ఆంక్షలు లేకుండా సర్దుమణిగేలా చేశారు. కొంత మందిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మా భూములు మాకు ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. మాకు న్యాయం చేయకుండా స్మార్ట్ సిటీ కడితే ఒప్పుకునేది లేదని, మళ్లీ వామపక్షాలతో ధర్నా చేయడంతో పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు ఆందోళన విరమింపచేసే ప్రయత్నాలు చేపట్టారు. జగనన్న స్మార్ట్ సిటీ కోసం మా భూములను లాక్కుంటారా? ఇదెక్కడి న్యాయం అని గగ్గోలు పెట్టారు. చివరకు కొందరి ప్రమేయంతో ఆందోళన విరమింపచేశారు.

## నవాబుకోటలో రైతు దారుణహత్య



హత్యకు గురైన మధుకర్‌రెడ్డి

**మదనపల్లెక్రైం, జులై 17 ప్రభాతవార్త :**

పెద్దతిప్పసముద్రం నవాబుకోటకు చెందిన రైతు దారుణహత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. పిటిఎం మండలం నవాబుకోట గ్రామంకు చెందిన భత్తల శివరామిరెడ్డి కుమారుడు మధుకర్‌రెడ్డి(30) వ్యవసాయం చేసుకొంటూ జీవించేవాడు. ఆదివారం పొలం పనులు పగలంతా చేసి మిగిలిన పనికోసం రాత్రి 8గంటలకు భోజనంచేసి తిరిగి పొలానికి కాపలా వెళ్ళాడు. అయితే సోమవారం ఉదయం స్థానిక రైతులు పొలం వద్దకు వెళ్లిన సమయంలో మదుకర్‌రెడ్డి శవమై కనిపించాడు. అతనిని గుర్తుతెలియని వ్యక్తులు గొంతుకోసి హత్య చేసినట్లు గుర్తించారు. తోటి రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకొన్న మదనపల్లె డిఎస్‌పి కేశప్ప, సిఐలు సాధిక్‌అలీ, మురళీక్రిష్ణ, ఎస్ఐల రవీంద్రబాబు, రామ్మోహన్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ హత్యకు గల కారణాలు వివిధ కోణాల్లో దర్యాప్తు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. క్లూస్‌టీమ్, పోలీస్‌కుక్కలను రప్పించి నిందితుల ఆచూకి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పోలీసు కుక్కలు సంఘటనా స్థలం నుంచి నవాబుకోట గ్రామంలోకి వెళ్ళి వెనుదిరిగాయి. రైతు మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెలోనిజిల్లా ఆసుపత్రికి తరలించారు. యువకుని దారుణ హత్యపై సమగ్ర విచారణ చేస్తున్నామని డిఎస్‌పి తెలిపారు. యువరైతుకు భూతగాదాలు ఉన్నాయా, వేరే ఇతర కారణాలు ఉన్నాయా లేక ఎవరు ఈ హత్యకు పాల్పడ్డారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నా మని తెలిపారు. ప్రత్యేక పోలీసుల బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.

**విషాదంలో కుటుంబసభ్యులు :**

కుటుంబాన్ని పోషిస్తున్న కొడుకు హత్యకు గురికావడతో మృతుని తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమకు ఎవరు దిక్కంటూ బోరున విలపించారు. తమ కుమారుని హత్య చేసిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

## పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోని అంగన్వాడి భవనాలు

### ఆరుబయట పిల్లలకు పాఠాలు అరకొర వసతులతో నెట్టుకొస్తున్న సిబ్బంది

### పార్టీలు మారితే పనితీరు ఇంతేనా అంటున్న గ్రామస్థులు



పూర్తయినా వినియోగంలోకి రాని భవనం

**చిట్వేలి, జులై 17 ప్రభాతవార్త**

గత ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల భవనాల నిర్మాణం చేపట్టినప్పటికి పార్టీలు మారడంతో తమకు రావాల్సిన బిల్లులు రాకపోగా అర్థాంతరంగా అంగన్వాడి భవనాలు ఆగిపోయిన పరిస్థితి మండల పరిధిలోని రాజుకుంట పంచాయతి చింతలచెలిక, అనుంపల్లె గ్రామంలో సాక్షాత్కరిస్తున్నాయి. భవనాలు లేకపోవడంతో ఆరుబ యటే అంగన్వాడి సిబ్బంది పిల్లలకు విద్యాబోధన చేపడుతున్నారు. పార్టీలు, పాలకులు మారితే భవనాల నిర్మాణం ఆగిపోవాల్సిందేనా (మిగతా IIవ పేజీలో)

## చేపల వేటకు వెళ్ళి వ్యక్తి మృతి



**ఖాజీపేట, జూలై 17 ప్రభాతవార్త**

ఖాజీపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన మామిళ్ళ శ్రీనివాసులు(48) అనే వ్యక్తి ఆదివారం నాడు సాయంత్రం చేపల వేటకు వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో బంధువులు చుట్టు పక్కల వెతికిన ఎక్కడ కానరాకపోవడంతో సోమవారం ఉదయం చేపల వేటకు వెళ్లిన స్థలానికి వెళ్లి వెతకగా ఒక్కిలేరు ఒడ్డున శ్రీనివాసులు విప్పిన చొక్కా, చెప్పులు ఉండడంతో బంధువులు ఒక్కి లేరు నదిలోకి వెళ్లి వేతకగా బురదలో ఇరుక్కుని చనిపోయినట్లు బంధువులు తెలిపారు ఖాజీపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

## జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష



**కడప, జూలై 17, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రతి పేదవాడు చదువుకోవాలని, సాంఘికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. సోమవారం కడప నగరంలోని 26, 39 వ డివిజన్లలోని సచివాలయాల్లో.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా.. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి "జగనన్న సురక్ష" శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆశయాల మేరకు పాటు పేదవాడు ఉన్నత చదువులు అభ్యసించి సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ఎంతో మేలు జరుగుతొందని అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ ఒక్కరి నోటా కూడా.. ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదనే మాట రాకూడదని ప్రతిఒక్కరికి పథకాలు అందేందుకు అవినీతిరహిత, కుల, మత, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా వివక్షతకు తావివ్వకుండా చర్యలు తీసుకొని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించాలని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆదేశించారని అన్నారు. ఇందుకోసం తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన.. ఇలా వివిధ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు "జగనన్న సురక్ష" కార్యక్రమం జరుగుతుందని... ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే.. 1902 నంబరుకు కాల్ చేసి "జగనన్నకు చెబుదాం" ద్వారా ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ విజ్ఞప్తులను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సోషల్ వేల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య, వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, స్థానిక కార్పొరేటర్లు త్యాగరాజు, కమాల బాషా, ఇతర కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్రారెడ్డి, సంపత్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో అర్హులందరికి పథకాలు

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :**

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులుగా ఉన్న వారందరికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్న పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం 29వ వార్డు ఎస్‌బిఐకాలనీ, 30వ వార్డు ప్రశాంత్‌నగర్ పరిధిల్లో జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించారు. ఈ క్యాంపులకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తున్నారన్నారు. వాలంటీర్ల ద్వారా ఇప్పటికే ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులను గుర్తించడంజరిగిందన్నారు. సచివాలయవ్యవస్థ ద్వారా ఇంటికే ప్రభుత్వ పథకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 11రకాలకు సంబంధించి సేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులుగా ఉండి పథకాలు అందని వారు మళ్ళీ ధరఖాస్తు చేసుకుంటే పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీల, కౌన్సిలర్లు డిష్ రామక్రిష్ణారెడ్డి, సరిత, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, జిల్లా కార్మిక సంఘం ఉపాధ్యక్షులు షరీఫ్, వైసిపి నాయకులు బాలగంగాదర్‌రెడ్డి, ఇర్ఫాన్‌ఖాన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, డిఈ శీరీషలు పాల్గొన్నారు.

## నందలూరు రైల్వేవ్యవస్థను మమ అనిపిస్తున్న అధికారులు

### డివిజన్ పరిధిలోనే ఒక వెలుగు వెలిగిన నందలూరు

### నేడు రైళ్లు నిలబడక బోసిపోయిన స్టేషన్

### ఉన్న ఉద్యోగులను వెనక్కు తీసుకుంటున్న అధికారులు

వార్త IIIవ పేజీలో



## రాష్ట్రంలో లా ఆండ్ ఆర్డర్ గాలికి కొట్టుకుపోతుంది

**కోమరా వెంకటసరసయ్య**



ఒంటిమిట్టజూలై, జూలై 17

ప్రభాతవార్త:

రాష్ట్రంలో లా ఆండ్ ఆర్డర్ గాలికి కొట్టుకుపోతు ందని రాష్ట్ర కాల్లు గీత కార్మికుల కార్పొరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటసరసయ్య తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన స్దానికహరితా హాటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మట్లాడుతూబడుగు బలహీన వర్గాలపై ఈ ప్రభుత్వంలో దాడులు ఎక్కువ ఆయ్యాయన్నారు. సిద్దవటం మండలం మాద వరంకు చెందిన చలపాటి చంద్రా పై వైకాపా అనుచరులు సుమారు 40మంది దాడి చేశారని, ఆయన బార్యను కూడా కోట్టారనితెలిపారు. చంద్రా పోలీసులకు ఫిర్యాదు చేస్తే దాడి చేసిన వారిని విదిలేసి పోలీసులు చంద్రాపై యస్సి యస్టి కేసు నమెదు చేశారన్నారు. పోలీసులు ఆదికార పార్టీకి తొత్తులుగా మారారన్నారు.చంద్రాపై ఆ క్రమ కేసు నమెదు చేశారాన్నరు.రాబోయె కాలన్ని పోలీసులు దృష్టిలో వుంచుకోవాలన్నారు. ఆక్రమ కేసు నమెదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు వినోద రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ప్రొద్దుటూరులో భవిష్యత్‌కు గ్యారంటి చైతన్య రథాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 17 ప్రభాతవార్త :

రాష్ట్ర టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రొద్దుటూరులో టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో సోమవారం ప్రారంభించారు. స్థానిక పొట్టిపాడు రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో బస్సు యాత్రను ప్రారంభించారు. కడప జిల్లా టిడిపి పార్లమెంట్ ఇన్చార్జ్ మల్లెల లింగారెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ శాసనసభలో నంద్యాల వరదరాల రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, వివిఎస్ ముక్తియార్, కడప టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, తెలుగుదేశం జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు బస్సు యాత్రను పొట్టిపాడు రోడ్డు లోని ఎన్టీఆర్ కూడాల నుంచి ప్రారంభించామని ప్రొద్దుటూరులో టిడిపి నాయకులను, కార్యకర్తలను సంగటితం చేసి టిడిపి పార్టీని బలోపేతం చేసి ముందుకు పోతామన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రొద్దుటూరులో టిడిపి పార్టీ జెండాను ఎగరవేస్తామని, వైసీపీ ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకుల ఆగడాలను అరికడతామన్నారు. బస్సు యాత్రలో వెళ్తూ టిట్కో ఇళ్లను, పొరపాటు రోడ్డు లోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించి సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం గోపవరం గ్రామం మీదుగా రాజుపాలెం మండలం లోనికి ప్రవేశించి టంగుటూరులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కౌన్సిలర్ గౌస్, మాజీ కౌన్సిలర్లు ఎర్రన్న, ఘంటసాల వెంకటేశ్వర్లు, వైయస్ జబీబుల్లా,ఖలీల్, టిడిపి మండల నాయకుడు నాగమణి రెడ్డి, కొట్టాల జగన్ మోహన్ రెడ్డి, వెలువలి పద్మనాభ రెడ్డి, నందమూరి అభిమాన సంఘం నాయకుడు సిద్దయ్య, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల కొంగు బంగారం శ్రీచౌడేశ్వరి అమ్మవారు



కడప కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త:

ఆషాడమాసం అమావాస్యను పురస్కరించుకొని సోమవారం ఎగువపల్లెలో వెలసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో తెల్లవారుజాము నుంచి విశేష పూజలు కొనసాగాయి. ఇక్కడ అమ్మవారితో పాటుగా ఆంజనేయస్వామి కొలువై ఉన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కార్యనిర్వాహకులు విశ్వనాథ్‌రెడ్డి, రామాంజనేయులురెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు సహకరిస్తున్నారని తెలిపారు. జె.బాల నారాయణరెడ్డి రూ.2లక్షలు, ఎల్.పుల్లారెడ్డి రూ.2లక్షలు ఆలయ అభివృద్ధికి విరాళాలు ప్రకటించారు. అలాగే జె.రఘునాథ్ రూ.లక్ష, టి.మధుసూదన్‌రెడ్డి రూ.లక్ష, డి.మునిరెడ్డి రూ.50వేలు ఆలయ అభివృద్ధికి చేయూతనందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులతో గ్రామ పెద్దలు, స్థానిక భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రైతన్నకు, యువతకు కష్టాలు తీరాలంటే టిడిపిని గెలిపించుకందాం

(మొదటి పేజీ తరువాయి)

నష్టపోతున్నారని,కల్తీ బ్రాందీతో ప్రజల ఆరోగ్యం చెడిపోతున్నదని అధికార పార్టి వారికి మాత్రం ఇదే లాభాలబాటగా మారిందని విమర్శించారు. పోలీ సులు, అధికారులు వైసిపి నాయకుల కీలుబొమ్మలుగా మారారని అన్నారు.ఎమ్మెల్యే రాచమల్లు అక్రమసంపాదన మితిమీరి పోతున్నదని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు అందరు ఐకమత్యంతో టిడిపి గెలుపు సులభం అంటూ అందరం కకలిసి పోరాడుదాం అని పిలుపునిచ్చారు.టంగుటూరులో టిడిపి నాయకులకు ఘనస్వాగతం లభించినది,ఈకార్యక్రమంలో సియం. సురేస్‌నాయుడు, పరిశీలకుడు ప్రసాద్, మాజీ యంపిపి ప్రభాకరరెడ్డి, ముక్తియార్, నాగరాజు, వైయస్. జబీబుల్లా, విశ్వనాధరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఝాన్సీ, బండి బాస్కరరెడ్డి,రామచంద్రారెడ్డి, పలువురు నాయకులు పాల్గోన్నారు.

## మెళకువలు పాటిస్తే సాగు ఖర్చులు తగ్గించవచ్చు



గాలివీడు, జూలై 17 ప్రభాతవార్త :

మెళుకువలు పాటిస్తే వేరుశనగ పంటలో సాగు ఖర్చులు తగ్గించవచ్చని మండల వ్యవసాయ అధికారి మురళీధర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నులివీడు గ్రామంలో పొలంబడి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనశుద్దిలో పాటించవలసిన పద్ధతులు, మిత్రపురుగుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఖరీఫ్ సీజన్లో చదరపు మీటర్‌కు 33 మొక్కలు వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేగాక రసాయన ఎరువులు వినియోగించడం ద్వారా దుష్ప్రభావాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వివిఏలు, విహెచ్‌ఏలు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మా భూమి మాకు ఇప్పించండి



కడప వైద్యవిభాగం, జులై 17, ప్రభాతవార్త:

బద్వేలు మండలం చెన్నంపల్లి గ్రామ నివాసి తంబిశెట్టి సరస్వతి మా భూమిని మాకు ఇప్పించాలని వేడుకున్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెన్నంపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 1616/5లో 1.30 ఎకరాలు డీకేటి నా పేరు మీద పట్టాదారు పాసుపుస్తకాన్ని ఇచ్చి మంజూరు చేశారని తెలిపారు. 1బి, అడంగల్ 2020 వరకు ఆన్‌లైన్ నా పేరు మీదే ఉందని తెలిపారు. రియల్ ఎస్టేట్ కబ్జాదారులు రాజకీయ నాయకుల పలుకుబడితో కొంత మంది మా భూమి ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నా భూమి అని చెబితే దుర్భాషలాడుతూ అవమానిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. ఈ సమావేశంలో వెంకట సుబ్బయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులను కాజేయడం దుర్మార్గం

**- సర్పంచుల సంఘం నాయకులు హెచ్చరిక**

కడప వైద్యవిభాగం, జులై 17, ప్రభాతవార్త:

పంచాయతీ నిధులను దారి మళ్లించిన వైసీపీ ప్రభుత్వ తీరుకు నిరసనగా సీఎం జగన్ ఇంటిని ముట్టడిస్తామని ఏపీ సర్పంచుల సంఘం పంచాయతీ ఛాంబర్ ఉపాధ్యక్షులు మునిరెడ్డి, కొండయ్యలు హెచ్చరించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం నిధులు కింద రూ.8660 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందని సూచించారు. ఈ విషయంపై రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శిని, పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్‌ను స్వయంగా కలిసి వినతిపత్రం ఇచ్చినా ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచులు కొండయ్య, పార్థసారధిరెడ్డితో పాటు పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి



కడప వైద్యవిభాగం, జులై 17, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరుకు చెందిన అగ్గారపు శ్రీదేవి తన తల్లి దండ్రుల ఆస్తిని అన్న కుమారుడు గుర్రం శ్రీకాంత్ తన తల్లిని బెదిరించి ఆస్తి మొత్తం రాయించుకున్నారని అధికారులు న్యాయం చేయాలని కోరారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి భాగంలో ఆడబిడ్డలకు చెరీ సగం ఆస్తి ఇస్తామని పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. తమకు రావాల్సిన స్థలాన్ని శ్రీకాంత్ బలవంతంగా రాయించుకొని మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, అధికారులు రక్షణ కల్పించాలని కోరారు. తమకు రావాల్సిన ఆస్తిని న్యాయపరంగా ఇప్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అగ్గారపు బ్రహ్మయ్య, ఆర్‌సీపీ నాయకుడు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడపడం నేరం

**అర్బన్ సి.ఐ. చలపతి**



మైదుకూరు, జూలై 17 ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడపడం చట్ట పరమైన నేరమని మైదుకూరు అర్బన్ సి.ఐ చలపతి అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనం నడిపిన వారిని హెల్మెంట్ ధరించని వారిని, బండికి సంబంధించిన ఆర్సి.ఇన్సూరెన్స్ మరియు పొల్యూషన్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు పిలిచి చలానా తోపాటు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ తనిఖీలల్లో ఏ.ఎస్.ఐ సుబ్బారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం



కడప కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త:

జల్ జీవన్ మిషన్ కింద అన్ని గృహాలకు పైపుల ద్వారా తాగునీటి సరఫరా కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. లక్ష్మినారాయణరెడ్డి, కడప పార్లమెంటు కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల కృష్ణ యాదవ్‌లు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. సోమవారం కడప నగరం అన్నమాచార్య మండలం పెద్దబెస్తవీధి బాలాజీ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో బూత్ ఇన్‌ఛార్జి సురేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోశాల కల్యాణ్‌రాజు ఆధ్వర్యంలో ఇంటింటి కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభుకుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దబ్బల వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శోభ, అక్కాయపల్లి మండల ఉపాధ్యక్షుడు మూలి నాగిరెడ్డి, సీనియర్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, సురేంద్ర, మండల నాయకులు మల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యతకు భరోసా డా.వైఎస్ఆర్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు

కమలాపురం, జులై 17, ప్రభాతవార్త:

కమలాపురం మండలంలోని డా.వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను రాష్ట్ర ఉద్యానవనశాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయన విత్తనాలు మరియు ఎరువులు నాణ్యత ప్రమాణాలు పరీక్ష చేయు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు పరీక్షించేందుకు డా.వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందని కావునా రైతులందరూ ఈ ల్యాబ్‌లో సాగు చేసుకోవడానికి తీసుకొచ్చిన విత్తనాలు, ఎరువులను ఉచితంగా నాణ్యత ప్రమాణాలు పరీక్ష చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. రైతు సేవే లక్ష్యంగా రైతు భరోసా కేంద్రాలు మరియు అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని కావునా కల్తీలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ఈ వైఎస్ఆర్ టెస్టింగ్ ల్యాబ్‌లను ప్రతి రైతు వినియోగించుకోవాలని రాష్ట్ర ఉద్యానవనశాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ వ్యవసాయాధికారి సంతోషిని, జూనియర్ అనాలసిస్ట్ భారతి, కాంతమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి, జూనియర్ అసిస్టెంట్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం..

లక్కిరెడ్డిపల్లె, జులై 17, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరంలోకి మిగులు సీట్ల బర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి పూర్తి చేసిన వారు 10వ తరగతి పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 20వ తేదీ లోపు పాఠశాలలో అందజేయాలన్నారు. పూర్తి వివరాల కోసం పాఠశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరం ఉండాలి

**-వైవీయూ ప్రిన్సిపల్ ఆచార్య ఎన్. రఘునాథరెడ్డి**



ర్యాగింగ్‌పై అవగాహన కల్పిస్తున్న వైవీయూ ప్రిన్సిపల్ ఆచార్య రఘునాథరెడ్డి, తదితరులు

వైవీయూ, జులై 17, ప్రభాతవార్త:

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండి, చదువుపై దృష్టిపెట్టి ఉన్నతంగా ఎదగాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధానాచార్యులు ఆచార్య ఎన్. రఘునాథరెడ్డి అన్నారు. యూజీసీ ఇచ్చిన యాంటి ర్యాగింగ్ వీక్ పిలుపు మేరకు సోమవారం వైవీయూలో ర్యాగింగ్‌ను అరికట్టె విధానం మీద వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీయూ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు చవుకునే రోజులు ఎంతో విలువైందని ఈ సమయంలో టైమ్ వేస్టు చేసుకోకుండా బుద్ధిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. అదే విధంగా ఎక్కడ ర్యాగింగ్ జరిగిన అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యాసరచన పోటీలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఎన్. వెంకటరామిరెడ్డి, టి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయికృష్ణకు రూ.15వేలు వితరణ అందించిన

**వైకాపా నేత పస్తం అంజి**



కడప కార్పొరేషన్, జులై 17,

ప్రభాతవార్త:

బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు బుడగ జంగం కాలనీలో ఉన్న జంపు సాయికృష్ణ(18)కి రూ.15వేలు వితరణ అందించారు. జంపు సాయికృష్ణ కూలీ పని చేస్తున్న సమయంలో నాలుగో అంతస్తు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి వెన్నుముక విరిగిందని తెలిపారు. నడవలేని పరిస్థితి ఏర్పడిందని బాధను వ్యక్తం చేశారు. సాయికృష్ణ కుటుంబానికి పస్తం అంజి తన వంతు సహాయం చేయడం జరిగిందని తెలిపారు. త్వరగా యువకుడు కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కె.లక్ష్మయ్య, డి.రాముడు, సి.చిన్న వెంకటయ్య, ఎం.జమ్మయ్య, సి.వెంకటయ్య, కె.ఆంజనేయులు, పి.ఆంజనేయులు పాల్గొన్నారు.

## పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోని అంగన్వాడి భవనాలు



ఆరుబయటే పిల్లల చదువు

(మొదటి పేజీ తరువాయి)

అంటూ సదరు గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు? కాగా నాడు నేడు ద్వారా విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి భవన నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని, తమ పిల్లలకు భద్రత కల్పించాలని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతిరాజ్ భవనాలశాఖ అధికారులు సత్వరమే స్పందించి అంగన్వాడి భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## జగనన్న సురక్షతో ప్రజల ముంగిటికే సేవాపత్రాలు




రాజుపాళెం, జూలై 17, ప్రభాతవార్త.

మండల పరిధిలోని పర్లపాడు గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి అర్హులకు జగనన్న సురక్షసేవాపత్రాలను అందించటంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. యంపిడిఓ స్వదున్నీసా గ్రామంలోని,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వాలెంట్రీలు ముందుగా గుర్తించిన అర్హులకు వారికి అవసరమై సేవాపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి నాయకులు మధుసూధన్‌రెడ్డి, వెలవలి రాజశేఖరరెడ్డి, సర్పంచ్ అమల, యంపిటిసి సభ్యురాలు ప్రవళ్లిక ప్రత్యేక అధికారి రాఘవేద్రకుమార్, నోడల్ అధికారి నారాయణరెడ్డి,డిప్యూటి తాసిల్దార్ సాయినాధరెడ్డి,ఏపిఓ గంగయ్య,ఏపియం జయరాజు ఇఓపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్ తదితరులు పాల్గోన్నారు.

## 9 లక్షలు విలువైన పాత ఇంటి ఎర్రచందనం కొయ్యలు పట్టివేత

**కొయ్యలేవైనా సరే తరలింపుకు అనుమతి తప్పనిసరి : ఎఫ్ఆర్ఓ**



పట్టుకున్న కొయ్యలతో ఎఫ్ఆర్ఓ ధీరజ్,

చిట్వేలి, జులై 17 ప్రభాతవార్త

సుమారు 9 లక్షల రూపాయలు విలువైన ఇంటి వసరాల కోసం ఉపయోగించిన ఎర్రచందనం కొయ్యలను స్వాధీనపరుచుకున్నట్లు చిట్వేలి ఫారెస్ట్ రేంజ్ అధికారి పెరుమాళ్ళ ధీరజ్ పేర్కొన్నారు. సోమవారం పాత్రికేయుల సమావేశంలో తాను మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు పుల్లంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు పాత ఇంటికి వాడిన 276 ఎర్రచందనం కొయ్యలను ఒకచోట చేర్చి రవాణాకు సిద్ధంగా ఉంచారన్నారు. స్థానిక పోలీసు అధికారులతో కలిసి సంయుక్తంగా వాటిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. 3427 కిలోల బరువు ఉంటాయని తెలిపారు. వీటి విలువ సుమారు 9 లక్షలుగా ఉంటుందని ఇందులో గుంజలు, దంతులు, రీపర్లు ఉన్నాయన్నారు.

### కొయ్యలు ఏవైనా అధికారుల అనుమతి తప్పనిసరి

కొందరు అవగాహన రాహిత్యంతో తమ ఇళ్లకు ఉయోగించిన ఎర్రచందనం తదితర కొయ్యలను తమకు సొంతమని భావిస్తున్నారని అటవీశాఖ చట్టరీత్యా ఇది తప్పు అని అన్నారు. ఎలాంటి కొయ్యలనైనా సరే తరలించడానికి అటవీశాఖ అధికారుల ముందస్తు అనుతి తప్పనిసరి అని ఎఫ్ఆర్ఓ ధీరజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌లు శ్రీనివాసులు, సావిత్రి, ఎఫ్‌బిఒలు,సిబ్బంది ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేసే ట్రాక్టర్ల పట్టివేత



ఖాజీపేట, జూలై 17 ప్రభాతవార్త :

ఖాజీపేట మండలం సన్నపల్లి గ్రామ సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఎటువంటి అనుమతులు లేకుండా దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, ట్రాక్టర్ యజమానులు డ్రైవర్ల పై ఖాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో ఇసుక అక్రమ రవాణా కేసులున్న ఐదుగురి పై బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగింది. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పగలు, రాత్రి వేళల్లో ప్రత్యేకంగా పోలీసు నిఘా ఏర్పాటు చేశామని ఏటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఖాజీపేట ఎస్సై రాజ రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రేమాలయంలో అన్నదాన కార్యక్రమం



రామాపురం, జులై 17

ప్రభాతవార్త :

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో నూలివీడు గ్రామం, నక్కలవాండ్ల పల్లి పల్లెకు చెందిన సుద్దుమాళ్ళ పార్వతమ్మ గారి రెండవ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆమె కుమారులు వీరాంజనేయులు, మల్లికార్జున ఆర్థిక సౌజన్యంతో బండపల్లి సమీపంలోనే ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్ హరినాథ్ రెడ్డి తెలిపారు. అనంతరం దాతలు వీరాంజనేయులు, మల్లికార్జున మాట్లాడుతూ తమ తల్లి పార్వతమ్మ రెండవ వర్ధంతి పురస్కరించుకుని తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే సంకల్పంతోనే ఈ రోజు ప్రేమాలయం వృద్ధాశ్రమం లో అన్నదానం చేయడం జరిగిందని, అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్, నందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య సభ్యులు పాల్గొన్నారు.

## నర్సరీ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**హెచ్.ఓ.టి. నాగమణి**



రామాపురం, జులై 17 ప్రభాతవార్త :

మండలంలో ఏర్పాటు చేసిన పలు షెడ్ నెట్ నర్సరీల నిర్వహకులు నిబంధనలు పాటించాలని హెచ్‌ఓటీ అధికారి నాగమణి తెలిపారు.సోమవారం ఆమె పలు నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. రిజిష్టర్లు నిర్వహించాలని సూచించారు .మొక్కల విక్రయించే సమయంలో విత్తనం తాలూకు పూర్తి సమాచారంతో రసీదులను రైతులకు అందించాలన్నారు. నర్సరీ లైసెన్స్ నెంబరు ప్రింట్ అయిన బిల్లు మాత్రమే రైతులకు ఇవ్వాలన్నారు.నర్సరీ లోపల పసుపు నీలపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి బెడ్డుకు ముందు ఆ బెడ్డులో పోసిన నారును సూచిస్తూ కంపెనీ , మొక్క నాటిన తేదీ వివరాలు గల బోర్డును ఏర్పాటు చేయాలన్నారు, క్రొత్తగా ఏర్పాటు చేసిన నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ కు దరఖాస్తు చేసుకోని లైసెన్స్ పొందాలన్నారు. నర్సరీల పేరు కనిపించేలా ప్రత్యేక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు, నర్సరీ లోపల వైరస్ నిర్మూలనకు చుట్టూరా ట్రాప్- క్రాప్ బంతి మొక్కలు వేయాలన్నారు, నర్సరీలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని వివరించారు, నిబంధనలు పాటించని నర్సరీ నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బాబు వెంకటరామిరెడ్డి రైతు భరోసా కేంద్ర సిబ్బంది ప్రవీణ్, చంద్రకళ పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలి



ఖాజీపేట, జూలై 17

ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని, ప్రభుత్వం జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరుతూ.. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖాజీపేట మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాని ఎబివిపి, ఎస్ఎఫ్ఐ ఆధర్యంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రవి వర్మ, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సురేంద్ర, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.


## ఏపీఎస్‌టీఎఫ్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



కడప వైద్యవిభాగం, జులై 17, ప్రభాతవార్త:

ఎస్వీ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం ఏపీఎస్‌టీఎఫ్ జిల్లా మహాసభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ ఎస్టీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా ఆవుల శ్రీనివాసులు, అధ్యక్షులుగా బి.విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామచంద్ర, జిల్లా కోశాధికారి కల్లే శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్‌లుగా రవీంద్రారెడ్డి, సుమలత, గౌరవ సలహాదారులుగా శంకరయ్య, జాన్‌లను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శులుగా చంద్రశేఖర్, సాగర్, వెంకట సుబ్బారెడ్డి, గంటా రామ్మోహన్, అంకిరెడ్డిపల్లె మదన్‌రెడ్డి, సీతారామయ్య, శ్రీనివాసులు, నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా చీమల శ్రీనివాసులు, రామ సుభాష్‌రెడ్డిలు వ్యవహరించారు. సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్, రామచంద్రలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను, మెరుగైన పీఆర్‌సీ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పోరాడతామన్నారు. ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు అందరూ యూనియన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు



వీరబల్లి, జూలై 17 ప్రభాతవార్త :

మండలం లోని మట్లి గ్రామం తొగటపల్లిలో వెలిసిన చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన శుభ సందర్భంగా అమ్మ వారికి అభిషేకము, అలంకరణ పూజా కార్యక్రమాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి అభిషేకం చేసి పూజలు చేశారు. ఈ సదర్భంగా మట్లి తొగటపల్లి తొగట వీర క్షత్రియ కుల బాంధవులు మరియు దేవస్థానం పూజారులు ప్రజలు అందరూ పాల్గొని అమ్మవారి పుట్టినరోజు కార్యక్రమం దిగ్విజయముగా నిర్వహించారు. ఈ సందర్భంగా దెద్దేపురం తిరుపతమ్మ, రామనారాయణ గర్ల కుమారులు, కోడళ్ళు, ఉమాశంకర్, అనిత మరియు ధనుంజయ, మీనాక్షి లు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# మీ కుటుంబానికి మేలు జరిగిందంటే వైసిపిని ఆదరించండి

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



ప్రొద్దుటూరు, జూలై 17 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే తిరిగి వైసిపికి ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం 33 34 46 సచివాలయాల పరిధిలో కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో చేకూర్చిన ప్రయోజనాలలో వ్యత్యాసాన్ని ప్రజలకు ఆయన వివరించారు. చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలకు మోసం చేసిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు 2014 ఎన్నికలకు ముందు మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తారని రైతులకు రుణమాఫీ చేస్తానని ఇంటి నిర్మాణాలు చేపడతారని చేనేతలకు మగ్గం ఏర్పాటు చేస్తానని తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపిస్తానని ఇంటికి ఒక ఉద్యోగం ఇప్పిస్తానని నిరుద్యోగ భృతి చెల్లిస్తానని లాంటి వాగ్దానాలను సుందర తొక్కి మోసం చేశారన్నారు జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసిన వైనాన్ని వివరించారు డ్వాక్రా రుణమాఫీ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 160 కోట్లు ఉండగా ఇప్పటికే 120 కోట్లు చెల్లించారన్నారు. మహిళల రుణానికి సంబంధించి వడ్డీ ప్రభుత్వమే చెల్లించిందన్నారు వృద్ధాప్య పెన్షన్ గతంలో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని జగన్ ప్రభుత్వంలో ఒకటవ తేదీ తెల్లవారుజామునే ఇంటి తలుపు తట్టి పింఛన్ అందిస్తున్నామన్నారు. 45 ఏళ్లకే మహిళకు పింఛన్ నాడు నేడు మనబడి పథకం ద్వారా నియోజకవర్గంలో 110 కోట్లతో పాఠశాలల అభివృద్ధి రైతులకు రైతు భరోసా పథకం ద్వారా 13500 ఆర్థిక సహాయం అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సంక్షేమ పథకాల ద్వారా సుమారు రెండువేల కోట్లు మహిళల ఖాతాలలో నగదు జమ చేశారన్నారు నియోజకవర్గంలో 24 వేల మందికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికై 1000 కోట్లు మంజూరు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 850 మందికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సేవలను ఉచితంగా అందించామన్నారు. అనేక పథకాలతో జగన్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును గుర్తుంచుకొని తిరిగి వైసిపి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ తన వార్డు పరిధిలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సహకారంతో సుమారు 8 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తిచేయమన్నారు నాలుగు కోట్లతో గాంధీ పార్కును అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దామని ఈనెల 20న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. స్థానిక ప్రతిపక్ష నాయకుల నూకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మవద్దని మన కుటుంబాలకు మేలు చేసిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని తిరిగి గెలిపించుకొని మంత్రిగా చూడాలంటే ప్రొద్దుటూరు ప్రజల ఆకాంక్షాన్ని అభిప్రాయపడ్డారు. ముందుగా మెప్మా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మెప్మా బజార్ ను ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన వస్తువులను ప్రజలకు విక్రయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ కమిషనర్ రమణయ్య మెప్మా పిడి సురేష్ రెడ్డి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్ కమల్ భాష నెంబర్ మల్లికార్జున యాదవ్ మెప్మా అధికారి కేజీయా మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరీదేవి జయంతి వేడుకలు



మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :

పట్టణంలోని నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరీ ఆలయంలో సోమవారం చౌడేశ్వరీ దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, రక్తదాన, ఉచిత వైద్య క్యాంపులు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామచిన్నబాబు, ఆలయ ఛైర్మెన్ ఉప్పు రామచంద్ర, క్రిష్ణా, యోగేశ్వర్‌బాబు, కమిటీ సభ్యులు భువనేశ్వరిసత్య, కమలకుమారి క్రిష్ణ, బండి నాగరాజు, మాజీ కౌన్సిలర్ ఆంజినేయులు, పురాణం చంద్రశేఖర్, రత్నమయ్య, మోడెం నాగరాజు, నీలకంఠ, సిద్దప్ప, ప్రభాకర్, లోకేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కురబలు ఐక్యంగా రాజ్యాధికారం సాదిద్దాం

కురబ సంఘం నాయకులు




మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :

కురబలు ఐక్యమత్యంగా ఉండి రాజ్యాధికారం సాధిద్దామంటూ సంఘం అధ్యక్షులు కప్పల రాజన్న, గుడే శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కురబసంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు నేతృత్వంలో కురబ కుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కనకదాస్ జయంతి ఉత్సవ ముగింపు సభను కూడా నిర్వహించామని తెలిపారు. కురబలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో కురబల కులానికి మంచి జరుగుతుందని తమకు నమ్మకం ఉందన్నారు. అయితే కొందరు కురబలను విడదీసే విధంగా నూతన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిసిందన్నారు. దీని వల్ల కురబలు నష్టపోవాల్సి వస్తుందన్నారు. అందరూ కలసికట్టుగా పోరాడితేనే ఏదైనా సాధ్యం అవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కురబలకు చట్టసభల్లో ప్రాముఖ్యత కల్పించేలా పోరాటం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడే రామాంజులు, రాజకుమార్, వెంకటరమణ, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనాలో 42సమస్యలు విన్నపం

మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :



సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనాలో 42 సమస్యలను ప్రజలు విన్నవించుకొన్నట్లు ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై స్పందనాలో విన్నవించారు. ముఖ్యంగా భూ సమస్యలు, ప్రభుత్వపథకాలపై విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజలు స్పందనాలో విన్నవించే సమస్యలను ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలన్నారు. ప్రతి సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే స్పందనాలో ప్రజలు సమస్యలు విన్నవించుకోవచ్చునన్నారు. స్పందనాలో వచ్చే సమస్యలను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## 20న మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త:

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 20న గురువారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పట్టణంలోని ప్రజాసమస్యలపై చర్చించి అజెండాలో అభివృద్ధి పనులకు సంబంధించి పేర్కొన్న అంశాలను ఆమోదించడం జరుగుతుందన్నారు. సమావేశానికి అధికారులు, కౌన్సిలర్లు అందరూ హాజరు కావాలన్నారు.

## పంచాయితీకి పిలిచి మూకుమ్మడి దాడి

ఐదుగురికి తీవ్ర గాయాలు

మదనపల్లెక్రైం, జులై 17 ప్రభాతవార్త :



భార్యభర్తల పంచాయితీకి ఇంటికిపిలిచి గొడవ పెట్టుకొని ఇరువర్గాల మధ్య మాటామాటా పెరగడంతో ఘర్షణకు దారితీసింది. ఇందులో ఆవేశానికి గురై ఓ వర్గం ఐదుగురిపై మూకుమ్మడిగా దాడిచేసి గాయపరిచారు. సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన చిన్న రామాంజులు కుమారుడు చంద్రశేఖర్ కొంతకాలంగా మదనపల్లెలో నివాసం ఉంటూ టీ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో 9ఏళ్ళ క్రితం మదనపల్లెలోని చంద్రకాలనీకి చెందిన హేమలతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు కలరు. మూడు నెలల క్రితం కాపురంలో మనస్పర్థలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. కాపురం చక్కదిద్దాలన్న ఉద్దేశ్యంతో హేమలత కుటుంబసభ్యులు సోమవారం చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పంచాయతీకి పిలిపించారు. పంచాయితీ జరుగుతుండగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఘర్షణకు దారి తీసింది. దీంతో ఆవేశానికి గురైన హేమలత కుటుంబసభ్యులు అరుణ్‌కుమార్, వంశీ, క్రిష్ణ, రాఘవేంద్ర, బ్రహమ్మ, సురేష్, ఆనంద్, అనుచరులు మరికొందరు కలసి కర్రలు, రాళ్ళు, ఇనుపరాడ్లతో చంద్రశేఖర్ కుటుంబసభ్యులపై దాడి చేశారు. ఇందులో చంద్రశేఖర్(33) రామాంజులు (60), రాజశేఖర్(30), పార్వతి(38), పుష్పలత(52)లు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టణ పోలీసులు తెలిపారు.

## హోరాహోరీగా వాలీబాల్ టోర్నమెంటు

రామసముద్రం, జులై 17 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని దిగువ హరిజనవాడలో ఆనంద్‌బాబు(నాని) వర్ధంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంటు రెండు రోజులు పాటు జరిగింది. ఈ వాలీబాల్ టోర్నమెంటుకు పలు రాష్ట్రాల నుంచి పలు టీమ్‌లు పాల్గొన్నారు. ఈ టోర్నీలో గెలిపొందిన బెంగుళూరు టీమ్‌కు మొదటి బహుమతి, రామసముద్రం ఆర్గనైజింగ్ టీమ్ రెండవ బహుమతి, మూడవ బహుమతి అడ్డగల్లు టీమ్‌లు గెలుచుకొన్నాయి. వీరికి బహుమతి ప్రధానం నాని తల్లిదండ్రులు, తమ్ముడు కొమ్ము నారాయణస్వామి, బాలాజి చేతుల మీదుగా అందజేశారు.

## ఘనంగా చౌడేశ్వరీదేవి జయంతి ఉత్సవాలు

రామసముద్రం, జులై 17 ప్రభాతవార్త:



మండలంలోని శ్రీ చౌడేశ్వరీ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుంతలపేటలో వెలసియున్న చౌడేశ్వరీదేవి అమ్మవారి జయంతి సందర్భంగా అంగరంగవైభవంగా జరిగాయి. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, విశేషాలంకరణ నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మహిళలు ఉపవాసాలు ఉండి ప్రత్యేకంగా అమ్మవారికి పొంగళ్ళు చేసి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు టి.నారాయణ, అరుణ్‌కుమార్, శివరామ్‌బాబు, గంగాదర్, చౌడప్ప, వెంకటేష్, వెంకటరమణ, హరి, ప్రసాద్, వీరభద్రప్ప, వెంకటరమణ, ముని, రామప్ప, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## నందలూరు రైల్వేవ్యవస్థను మమ అనిపిస్తున్న అధికారులు

నందలూరు, జులై 17 ప్రభాతవార్త

బ్రిటీష్ కాలం నుండి నందలూరు మండలం అంటే గుంతకల్ రైల్వేడివిజన్‌లో ఎంతో చరిత్ర కలిగిన ప్రాంతం. గుంతకల్ నుండి చెన్నైకి మధ్య ఉండే స్టేషన్ కనుక ఇక్కడ రైల్వేకి సంబంధించిన అన్నిశాఖలను ఏర్పాటు చేశారు. అప్పట్లో ఉన్న రైల్వే అధికారులు ఇక్కడ ముఖ్యమైన లోకోషెడ్ ఉండేది. మంచినీరు పుష్కలంగా ఉండడంతో సుమారు వెయ్యికి పైగా రైల్వే నివాసం స్థలం ఏర్పాటు చేశారు. ప్రత్యక్షంగా 2 వేల మందికి, పరోక్షంగా 3 వేల మందికి ఇక్కడ ఉపాది అవకాశాలు ఉండేవి. అన్నిరకాల శాఖలతో నిండుగా ఉండే మండలం నేడు నిర్మాణుష్యంగా మారిపోయింది. అన్నివసతులు ఉన్న ఈ మండలం కాదని నేడు అధిక వాతావరణ కాలుష్యం కలిగిన ప్రాంతాలను డ్రైవర్‌లు మార్పు శాఖలను, ఇంజనీరింగ్ శాఖలను మరో ప్రాంతానికి ఇలా చెప్పుకుంటూ పోతే నేడు నందలూరు మండలాన్ని నిర్మాణుష్యంగా మార్చారు రైల్వే అధికారులు. కొన్ని వందల ఎకరాల రైల్వే స్థలం కలిగి ఉన్న ఇక్కడ ఏదైనా పరిశ్రమ స్థాపించవచ్చు. అది కూడా నోచుకోలేదు. దీనిపై స్థానిక నాయకులు పట్టించుకోకపోవడం మొదటి కారణంగా మండల ప్రజలు అంటున్నారు. కరోనాకు ముందు చాలా ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఆగేవి. కరోనా తర్వాత ఒక రైలు నిలుపుదల కోసం ధర్నాలు, దీక్షలు చేసేలా తయారైంది. మండల పరిస్థితి ఇంత జరుగుతున్నా నాయకులు మాత్రం అది ప్రజల సమస్య అన్నట్లు ఉన్నారు. ప్రస్తుతం డ్రైవర్ చైనా శాఖను కూడా దశలవారిగా తీసివేసి పూర్తిగా నిర్వీర్యం చేసే పనిలో పడ్డారు అధికారులు. నాయకులు పేపర్లలో మండలానికి పూర్వవైభవం తెస్తామంటూ ప్రకటనలు ఇస్తున్నారే తప్ప చేసిందేమి లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు స్పందించి మండలాన్ని కాపాడతారో మా పని కాదని వదిలేస్తారో వేచి చూడాల్సిందే.

## పాఠశాలకు క్రీడాసామాగ్రి వితరణ

మదనపల్లెక్రైం, జులై 17 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలంలోని సిటిఎం జడ్పి ఉన్నత పాఠశాలకు మదనపల్లెకు చెందిన రిటైర్డు పాలిటెక్నిక్ ఫిజికల్ డైరెక్టర్ నాగస్వరూప్ క్రీడాసామాగ్రి వితరణచేశారు. క్రీడాసామాగ్రి హాకీస్టిక్,బాల్స్, వాయల్పాడుకు చెందిన హరి ఇండియన్ రైల్వేసర్వీస్ బాస్కెట్‌బాల్‌ను పాఠశాలకు వితరణ చేయడం జరిగింది. పాఠశాలకు క్రీడాసామాగ్రి వితరణచేసిన వీరిని హెచ్ఎం రుషికేష్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య సహాయకులు నాగరాజు, నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఎస్ఐ చంద్రశేఖర్



రామసముద్రం, జులై 17 ప్రభాతవార్త:

మండలంలోని కర్నాటక సరిహద్దుల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సోమవారం సీజ్ చేసి బాధితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమదారులను ఆక్కుపాదంతో అణచివేస్తామన్నారు.మండలంలో పలు పంచాయతీలలో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందని, దీనిపై నిఘా వుంచినట్లు ఎస్ఐ తెలిపారు.

## మిషన్ ఇంద్రధనుస్సులో వ్యాధినిరోధక టీకాలు



దువ్వూరు, జులై 17, ప్రభాతవార్త:

స్థానిక పీహెచ్‌సీ నందు సోమవారం మిషన్ ఇంద్రధనుస్సులో భాగంగా వ్యాధినిరోధక టీకాలు చేపడుతున్నట్లు వైద్యాధికారి డా.సమీరా తెలిపారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీ నందు యూవిన్ పోర్టల్ ద్వారా మిషన్ ఇంద్రధనుసు కార్యక్రమం అమలుపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ యూవిన్ పోర్టల్ రెగ్యులర్‌గా జరిగే వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని ఈ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. మిషన్ ఇంద్రధనుస్సులో వ్యాధి నిరోధక టీకాలు పూర్తి కానీ, అసంపూర్తిగా కానీ వేయించుకోని వారికి ప్రత్యేకంగా రాబోవు 3 నెలల్లో టీకాలు వేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆగస్టు సెప్టెంబరు, అక్టోబర్‌లలో జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.సురేష్‌బాబు, వికసిత, వైద్యసిబ్బంది వెంకటేశ్వర్లు, మురళీధర్‌మూర్తి, విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## కారంచేడు వీరులకు వీసీకే పార్టీ నివాళులు

మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :

కారంచేడు కులనిర్మూళన సమరవీరుల స్మారక దినం సందర్భంగా వీసీకే పార్టీ నాయకులు నివాళులర్పించారు. పట్టణంలోని బెంగుళూరు రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కారంచేడు వీరులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలమోహన్, రిటైర్డు ఎంఈఓ రెడ్డప్ప, రిటైర్డు డిప్యూటి జైలర్ లక్ష్మీనారాయణ, మనోహర్‌రెడ్డి, రాయలసూర్య, రవిశంకర్, తలారి క్రిష్ణ, శశికుమార్, రెడ్డిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మకందారులు ఐదుగురు

రైల్వేకోడూరు రూరల్, జులై 17 ప్రభాతవార్త

రైల్వేకూరు పట్టణంలోని కోడూరుకు చెందిన నలుగురు యువకులు, ఒక మహిళ గంజాయి అమ్ముతున్న సందర్భంలో పసిగట్టిన రైల్వేకోడూరు ఎస్ఐలు పట్టుకున్నట్లు సమాచారం. అయితే వీటి నిర్వహణలో అగ్రజుడు మార్పులు చేర్పులు చేయాలనే విశ్వప్రయత్నాలు చేస్తున్న సందర్భంలో ఎట్టకేలకు ఎస్‌పి ఆదేశాల మేరకు నిందితులను విచారించి త్వరలోనే వివరాలను వెల్లడిస్తామన్నారు.

## కారంచేడు ఉద్యమస్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

బాస్ నేత పాలకుంట శ్రీనివాసులు

పీలేరు, జులై 17 ప్రభాతవార్తః



కారంచేడు అమరుల సంస్కరణ దినం సందర్భంగా కలికిరి పట్టణంలో అంబేద్కర్ విగ్రహంకి బాస్‌సేన నాయకులు పూలమాలలు వేసి కారంచేడు అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి అంబ్కేదర్ విగ్రహం నందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాస్ నాయకులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ 1985 జూలై 17న కారంచేడులో అహంకారం నిండిన కమ్మ భూస్వాములు దళితవాడను నెత్తుటికుప్పగా మలిచి మరణకాండకు నేటితో 38 ఏళ్ల గడిచాయని ఈ దారుణకాండకు వ్యతిరేకంగా దళితులతో ప్రతిఘటనలు దేశ వ్యాప్తంగా దళితులతో ప్రతిఘటనలు దేశ వ్యాప్తంగా దళితులలో ప్రజా స్వామ్య శక్తులతో గొప్ప చైతన్యాన్ని కలిగించిందని ఈదళిత ఉద్యమం దళిత పోరాట చైతన్యాన్ని కలిగించిందని ఈఉద్యమం దళిత పోరాట చైతన్యానికి ప్రతీకగా మారిందని కారంచేడు ఉద్యమం జాతీయ స్థాయి దళిత ఉద్యమానికి నాంది పలికి ఎస్సీ, ఎస్టీ అత్యాచారా నిర్మూలన చట్టం తెచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో బాస్ నాయకులు గురునాథ, గంగాధర్, సుబ్బరాయుడు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసలు పిల్లలకు ఎంతో మేలు

డాక్టర్ రమేష్‌రెడ్డి



పీలేరు, జూలై 17 ప్రభాతవార్తః

మండలంలోని మేళ్లచెరువు అంగన్‌వాడీ సెంటర్ సోమవారం పిల్లలకు ఆరోగ్య పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి వారికి ఆరోగ్య మెలుకువలు గురించి విద్యార్తులకు ఉపాధ్యాయులకు డాక్టర్ బోధించారు. బంగారు బాల్యాన్ని వారికి ఇవ్వడంలో పిల్లల వ్యక్తిత్వాన్ని అందంగా మలచండని చేతులు శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత స్నేహితులతో మాటతీరు, క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం, ఆహారపు అలవాట్లు, సమయపాలన తదితర అంశాలను బోధాంచాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పీహెచ్ఎన్ ఆదిలక్ష్మీ, ఏఎన్ఎం నాగవేణి, కుముదా అంగన్‌వాడీ ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కారంచేడు మతులకు ఘన నివాళి



కలికిరి, జూలై 17 ప్రభాతవార్తః

స్తానిక అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి ఘన నివాళి అర్పించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ 1985 జూలై 17వ తేదీన ప్రకాశం జిల్లా కారంచేడులో ఆరుగురు దళితులను అతి కిరాతకంగా నరికి చంపిన దుర్దినం ఆంధ్ర రాష్ట్రంలో దళితులు ఆత్మగౌరవ పోరాటాలు కారంచేడు నుంచే కారంచేడు మతవీరులు చిందించిన రక్తం నుంచి ఆవిర్భవించినవి భారతదేశ వ్యాప్తంగా దళితుల ఆత్మగౌరవ పోరాటాల్లో అత్యంత ప్రభావితం చూపిన ఉద్యమం కారంచేడు ఉద్యమం నాటి నాయకుల త్యాగం చైతన్యం నేటి నాయకుల్లో లేక కాలక్రమేణ దళిత ఉద్యమాలు నీరు కారి నాయకుల స్వలాభాల వల్ల ప్రభుత్వాలను ప్రభుత్వ అధికారులను భయపెట్టగలిగేలా ఉద్యమాలు చేయలేని నిస్సహాయ స్తితిలోకి నెట్టివేయబడినవి దళిత ఉద్యమాలు గత్తాన్నించి భవిష్యత్తు కొరకు మంచి గుణపాఠాలు నేర్చుకుని నాయకులు అంతా రాజకీయ ఉద్యమంగా మార్పు చెంది ఆంధ్ర రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం సాధించటానికి ప్రతి ఒక్కరు పునరంకితమవుతామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు, వీసకే పార్టీ, బాస్, ఏపీఎం, ఆర్‌పీఎస్ రాష్ట్ర గిరిజన సమైక్య నాయకులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండకు పోటెత్తిన భక్తులు

తంబళ్లపల్లె, జులై 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు సోమవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి 2 ఆర్టీసీ సర్వీసులతో పాటు వందలాది వాహనాలలో తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల నుంచి కాక బెంగళూరు నుంచి సైతం వందలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు మహా శివునికి ప్రత్యేక పుష్పాలంకరణ అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, సహస్త్రనామార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, దేవాలయ శాఖ రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట ఆధ్వర్యంలో భక్తులకు సకల సౌకర్యాల ఏర్పాట్లు చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిటీ మెంబర్లు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బురుజులో ఘనంగా చౌడేశ్వరి జయంతి

తంబళ్లపల్లె, జులై 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ బురుజు గ్రామంలోని చౌడేశ్వరి ఆలయంలో సోమవారం చౌడేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దెయ్యాలవారి దాయాదులు, తొగట వీరక్షత్రియుల ఇంటి ఇలవేల్పు అయిన చౌడేశ్వరి దేవికి ఆలయ అర్చకులు శ్రీరాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లె నియోజకవర్గంతో పాటు పలు సుదూర ప్రాంతాలలోని దయ్యాలవారి దాయాదులు, తొగట వీర క్షత్రియులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఎబివిపి కడప జిల్లా కన్వీనర్‌గా అభిలాష్ ఎన్నిక

పోరుమామిళ్ళ రూరల్, జులై 17ప్రభాతవార్త:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి ఆధ్వర్యంలో రాజమండ్రిలో ఈనెల 13 నుంచి 16 వరకు జరిగినటువంటి ప్రాంత అభ్యాస వర్గ సమావేశాలలో కడప జిల్లా కన్వీనర్‌గా కాశినాయన మండలానికి చెందిన అభిలాష్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కడప జిల్లా కన్వీనర్ బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర శాఖకి, జిల్లా శాఖకి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లాలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## హోంమంత్రి తానేటి వనితను కలిసిన బహుజన సంఘం నాయకులు

పెండ్లిమర్రి, జులై 17, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ హోంశాఖా మాత్యులు తానేటి వనితను ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య, ఉపాధ్యక్షులు కొండా రమేష్, రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్, ఆనంద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి.విజయ, బహుజన నాయకులు టి.రవి, బహుజన రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి జాన్, మేరుగ బాబూరావు, బందెల చిట్టిబాబు, కంకిపాటి ప్రసాద్‌లు ఆమెను మర్యాపూర్వకంగా కలిశారు.

## దళితుల భూములలో జగనన్న స్మార్ట్ సిటీ అన్యాయం

– సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర



గోపవరం,జులై 17 ప్రభాతవార్త;

దళితుల జడ్ హెచ్ డిసి భూములను జగనన్న స్మార్ట్ సిటీకి కేటాయించడం దారుణం అని జిల్లా సిపిఐ కార్యదర్శి గాలి చంద్ర అన్నారు.మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారికి సమీపాన ఉన్న జడ్ హెచ్ డిచ్‌డిసి భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకొన్న విషయం తెలిసిందే.ఈ మేరకు పనులను ప్రారంబించేదుకు ఏర్పాట్లు జరిగాయి.ఈ కార్య క్రమాన్ని బాదితులతో పాటు సిపిఐ నాయకులు అడ్డుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 40 దశాబ్దాలుగా దళితులు సాగు చేసుకుంటుంన్న జడ్,హెచ్,డి,సి భూములను ఉన్న ఫలంగా జగనన్న స్మార్ట్ సిటీ కోసం లాక్కోవడం ధుర్మార్గమైన చర్యఅన్నారు.అదే విదంగా బాదితులైన మడకలవారిపల్లె దళతులు సోమవారం రాస్తా రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు అదిక శాతం వాహణాలు నిలిచి పోయాయి.ఓ మహిళ ఆపస్మారక స్దితికి చేరుకొంది,ఈ విషయంపై పోలీసులు ప్రత్యేక శ్రద్ద వహించి వాహనాల రాక పోకలను పునరుద్దరించారు.అయితే బాదిత దళితులకు న్యాయం చేసేందుకు ఉన్నతాదికారులు చర్యలు చేపట్టుతున్నట్లు తెలిసంది.

## యాప్స్‌ను నిషేదించాలని వినతి

పీలేరు. జూలై 17 ప్రభాతవార్తః



అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ బెట్టింగ్, లివింగ్, ఫ్రెండ్షిప్ యాప్ స ను నిషేదించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ సాంకేతికపరంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ఆన్‌లైన్ యాప్సు వలన చాలామంది అమాయక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. బెట్టింగ్ యాప్స్ వలన లక్షల మంది యువత క్రికెట్, రమ్మీ ఇతర ఆటలు బెట్టింగ్ పెట్టి ఆర్ధికంగా నష్టపోవడంతో పాటు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. యువత క్రికెట్, రమ్మీ ఇతర ఆటలకు బెట్టింగ్‌లు పెట్టి ఆర్దికంగా నష్టపోవడంతో పాటు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. లివింగ్ యాప్ పేరుతో యువతను ప్రధానంగా ఆకర్షించి వీడియోకాల్‌లలో రికార్డు చేసుకుని బ్లాక్‌మెయిల్ చేస్తూ లక్షల రూపాయలు ఘరానా మోసగాళ్లు ఆర్థికదోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ఈయాప్‌ల వలన నష్టాలపై అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య అన్నమయ్య జిల్లా తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు చలపతి, ఆంజి, గణేష్ పాల్గొన్నారు.

## వైభవంగా అర్జున తపస్మాన్ కార్యక్రమం

కేవి.పల్లె, జూలై 17 ప్రభాతవార్తః

మండలంలోని మహల్‌రాజుపల్లె పంచాయతీ మహల్ క్రాసులో జరుగుతున్న మహాభారత యజ్ఞంలోభాగంగా సోమవారం అర్జున తపస్మాన్ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా అర్జునుడు వేషదారి పూజ కార్యక్రమాలు ముగించుకుని ఒక్కొమెట్టు ఎక్కుతూ పాటలు పాడుతూ పైకి వెళ్లాడు. అతనితో పాటు తీసుకువచ్చిన నిమ్మకాయలు, తినుబండారాలను ప్రజలపైకి విసిరారు. ఈకార్యక్రమంలో నిర్వాహకుడు తెదేపా నాయకులు మదనమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

పోరుమామిళ్ళ రూరల్, జులై 17ప్రభాతవార్త:


రెడ్డికొట్టాల గ్రామానికి చెందిన సూరపురెడ్డి బుజమ్మ (48)పొలంలో గడ్డి కొస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందింది. దంపతులు ఇరువురు సాయంత్రం 5 గంటల ప్రాంతంలో పశువుల మేతకు పొలంకు వెళ్లి గడ్డి కొస్తుండగా ఈ సంఘటన జరిగింది. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలంను పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు యువ ఉత్సవ్ కార్యక్రమం

రాయచోటి, జులై 17 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలోని 15 నుండి 29 వయస్సుగల యువత జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని కడప, అన్నమయ్య జిల్లా నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి కె. మణికంఠ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యువ ఉత్సవ్ పోటీలు శ్రీసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్ కాలేజి, రాయచోటి ఉదయం 9 గంటలకు ప్రారంబమవుతుందని, ఈ యువ ఉత్సవ్‌లో ఫెయింటి ంగ్, కవితవ్యం/ వ్యాస, రచన, మొబైల్ ఫోటోగ్రఫీ, డిక్లేమసిన్ (ఉపన్యాస) విభాగాలలో వ్యక్తిగత పోటీలు, కల్చరల్ పోటీలు ఉంటాయన్నారు. కావున జిల్లాలోని యువత ఈ పోటీలలో పాల్గొని తమ తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు.

## చౌడేశ్వరిదేవి జయంతి సందర్భంగా అన్నదానం



రాజంపేట అర్బన్, జులై 17 ప్రభాతవార్త

వీరచౌడేశ్వరి జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక పాతస్టాండులో ఆ సామాజికవర్గం నేతలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు రెడ్డివారివీధిలోని చౌడేశ్వరి ఆలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు చౌడేశ్వరిమాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి కార్యక్రమాలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టుపోగుల ఆదినారాయన ఆధ్వర్యంలో ఈ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు జికె నాగరాజు, గాదెల శ్రీనివాసులు, రమణ, మహేష్, పి.సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాను గాంధీ బాలికల హాస్టల్ తనిఖీ



పెండ్లిమర్రి, జులై 17, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల హైస్కూలు, హాస్టల్‌ని సోమారం ఉమెన్ కమిషన్ మెంబర్ లక్ష్మీదేవి, సీడీపీవో, సూపర్‌వైజర్ కల్పన, వన్‌స్టాప్ సెంటర్ అశ్వినితో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. బోధన పరికరాలు మరియు ఫ్యాకల్టీ గురించి తెలుసుకోవడం జరిగింది. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. హాస్టల్‌లోని కిచెన్, వంటలు అన్ని పరిశీలించారు. ఎండీఎం ఎలలా ఉందో రుచి చూశారు. పిల్లలందరితో కలిసి వారు భోజనం చేశారు. అలాగే గుర్రాల చింతలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కూడా సందర్శించి వారికి తగిన సలహాలు ఇవ్వడం జరిగింది.

# ఎమ్మెల్యే గారూ.. అభివృద్ధి ఎక్కడో చూపించండి

**– మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి**

సంబేపల్లె, జులై 17, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి గారూ.. ఎమ్మెల్యేగా 15 సంవత్సరాలు పదవి అనుభవించారు సంబేపల్లి మండలంలో అభివృద్ధి ఎక్కడ చేశారో ఏమి చేశారో చూపించాలని మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంబేపల్లెలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మీ జడ్పీటీసీ మాజీ జడ్పీటీసీ గొర్ల కవిత, గొర్ల ఉపేంద్రారెడ్డి మా ఎమ్మెల్యే ఉత్తముడు ప్రజల కోసం కష్టపడుతున్న నాయకుడంటూ చెబుతున్నారు. ప్రజలకు చేసిన మేలు ఏంటో చెప్పాలన్నారు. మేము 2017–18 టీడీపీ ప్రభుత్వంలో సెంట్రల్ హైయర్ మిషన్ ద్వారా సంబేపల్లి, చిన్నమండెం మండలాలకు రూ.175 కోట్లతో తాగునీటి కోసం నిధులు మంజూరు చేసి టెండర్లు జరిగిన తరువాత ప్రభుత్వం మారితే వాటిని రద్దు చేసిన ఘనత నీదే అన్నారు. జరికోన ప్రాజెక్టు ద్వారా సంబేపల్లె మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ విధానం ద్వారా ప్రతి చెరువుకు నీరు అందిస్తామన్నారు. హంద్రీనివా కాలువల ద్వారా నీళ్లు ఇస్తామని నాలుగున్నరేళ్లలో చుక్క నీరు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. మీ జడ్పీటీసీ సభ్యులు శెట్టిపల్లి గ్రామంలో 973/1, 973/2, 973/3 సర్వే నెంబర్లలో లక్ష్మినరసింహ స్వామి మాన్యం బూములు పెద్దబిడికి గ్రామానికి చెందిన గిరిజనులకు అమ్మిన వాటా వాస్తవం కాదా అన్నారు. ఈ భూములను ఎండోమెంట్ అధికారులు స్వాధీనం చేసుకుంటే వవేలం వేయకుండా అడ్డుకుంటున్నది వారేనన్నారు. శెట్టిపల్లి కస్పా సర్వే నంబరు 1038, 672, 673లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని జడ్పీటీసీ కుటుంబీకులు పట్టా నెంబరు చూపించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసింది వాస్తవం కాదా అన్నారు. శెట్టిపల్లి ఆనుకొని ఉన్న 2 ఎకరాల ప్రభుత్వ భూమిలో సచివాలయం విలేజ్ హెల్త్ క్లినిక్, ఆర్‌బీకే భవనాలు కట్టి ఉండవచ్చని గుర్తు చేశారు. తమ ఇంటి సమీపంలో ప్రభుత్వ భవనాలు నిర్మించడంతో ప్రజలు అధికారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ భవన శిథిలావస్థకు చేరిందని ఆ స్థలంపై కన్నేసి చిన్న పిల్లలకు దూరంగా భవనం కడుతున్న మాట వాస్తవం కాదని నిరూపించాలన్నారు. మీడియా ప్రతినిధులు వచ్చినా, అధికారులు వచ్చినా నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మీ జడ్పీటీసీ సభ్యులను ఎప్పుడు రాజకీయ సన్యాసం చేయిస్తారో చెప్పాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్, టీడీపీ నాయకులు రంగారెడ్డి, టీడీపీ ప్రచార కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, భాస్కర్‌రెడ్డి, బాబురెడ్డి, తెలుగు యువత హరి యాదవ్, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**

పీలేరు, జూలై 17 ప్రభాతవార్త:



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంఅని ఎమ్మెల్యే తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారంమండలంలోని అగ్రహారం పంచాయతీ పరిధిలోని కంభంమిట్టపల్లె, ఎల్లలవారిపల్లె, ఆరెంవారిపల్లె , యనమలవారిపల్లెలలో పర్యటించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం ద్వారా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని అలా అందని వారు ఎవరైనా ఉంటే సంబంధిత సచివాలయాలలో అర్జీలు సమర్పిస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. కంభం మిట్టపల్లెలో అర్హత ఉన్న పెన్షన్ రాలేదని తెలపడంతో వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పెన్షన్ వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 2024 ఎన్నికల్లో జరగన్ను ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వంను మరోసారి ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దండుజగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ పీఆర్వో ఉదయ్, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, వైసీపీ నాయకులు కష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, ఆర్ఐ సుబ్రమణ్యం, వీఆర్వో యోగానంద్, ఏపీఎం లక్ష్మీకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్ల పాల్గొన్నారు.

# అర్హతే లక్ష్యంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ పాలన

వేంపల్లె, జూలై 17, ప్రభాతవార్త :



అర్హతే లక్ష్యంగా ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలోని 3వ సచివాలయంలో ఎంపీటీసీ పద్మాజయలక్ష్మిదేవి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి, జగనన్న సచివాలయ మండల కన్వీనరు శ్రీనివాసులు, ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, డిప్యూటి తహసీల్దారు శివలక్ష్మి, పంచాయతీ ఈవో సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, హబీబుల్లా, వార్డు సభ్యులు బికారి, వెంకటేష్, షుకూర్, సచివాలయ కన్వీనర్లు బాబా ఫకృద్ధీన్, మేడా సురేష్, గృహసారధులు, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గా మాతకు ప్రత్యేక పూజలు

బద్వేలు, జూలై 17 ప్రభాతవార్త :



దుర్గా మాతకు ప్రీతికరమైన ఆషాఢ మాసం చివరి రోజు అమావాస్య నాడు ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసి ఉన్న దుర్గా దేవి అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం బ్రహ్మోత్సవాలు గత కొద్ది రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం అమావాస్య కావడంతో చివరి రోజున అమ్మవారిని ప్రత్యేక అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దుర్గా మాతకు దర్శించుకోవడం వలన అష్టైశ్వర్య, ఆయురారోగ్య ప్రాప్తి కలగడమే కాకుండా కోరిన కోర్కెలు తీర్చే దుర్గా మాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వార్డెన్లు పనిచేసేచోట నివాసం ఉండాలి

**విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి : డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్**



రాయచోటి, జులై 17, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా వసతి గృహ సంక్షేమ అధికారులందరూ వారు పనిచేసే చోట తప్పనిసరిగా నివాసం ఉండాలని హాస్టల్ విద్యార్థులకు క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డి జాకీర్ హుస్సేన్ ఆదేశించారు సోమవారం అన్నమయ్య జిల్లా పరిధిలోని వసతి గృహ సంక్షేమ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ వసతి గృహ నిర్వహణకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు వసతి గృహం విద్యార్థులందరూ చేత బయోమెట్రిక్ అటెండెన్స్ నూరు శాతం నమోదు చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ తప్పనిసరిగా వసతి గృహముల యందు అమలు చేయాలని ఆదేశించారు అలాగే వసతిగృహముల నిర్వహణకు సంబంధించిన అన్ని రికార్డులు సక్రమంగా సకాలంలో నిర్వహించాలన్నారు విద్యార్థులకు ప్రభుత్వం సప్లై చేసిన వస్తు సామాగ్రిని వెంటనే విద్యార్థులకు అందజేయాలన్నారు పదవ తరగతి విద్యార్థులకు వసతి గృహముల నందు ట్యూటర్లను నియమించి 100% ఫలితాలు సాధించుటకు చర్యలు తీసుకోవాలన్నారు ముఖ్యంగా వసతి గృహముల నందు విద్యార్థులకు వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని మలేరియా డెంగ్యూ మెదడువాపు వ్యాధి తదితర వ్యాధులు రాకుండా ప్రభుత్వ వైద్యాధికారులచే వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని జాకీర్ హుస్సేన్ ఆదేశించారు ఈ నిబంధనలు ప్రతి ఒక్క వసతి గృహ సంక్షేమ అధికారులందరూ విధిగా పాటించాలని పాటించని ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు ఈ సమావేశంలో ఏఎస్ డబ్ల్యు ఓ లు పి రఘురామయ్య జయప్రకాష్ శ్రీరాముల నాయక్ ప్రేమ సాగర్ శ్రీనివాసమూర్తి అలాగే అన్నమయ్య జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# అర్హత గల వారికి సంక్షేమ పథకాలు

దువ్వూరు, జులై 17, ప్రభాతవార్త:



ప్రభుత్వ పథకాలకు ఎవరికైనా అర్హత ఉంటే వారికి అందేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, వాలంటీర్లపై ఉందని రాష్ట్ర వ్యవసాయ ప్రధాన సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులోని 1వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలని ఎవరికైనా అందకుంటే ఎందుకు రాలేదనే విషయాన్ని వారికి తెలపాలన్నారు. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి, 4చక్రాల వాహనం, ఇన్‌కంట్యాక్స్ చెల్లించే వారు, ఎక్కువ భూమి ఉన్న వారికి సంక్షేమ పథకాలు రావని ఆ విషయాన్ని వారికి తెలపాలన్నారు. అప్పుడు సంతృప్తికరమైన ఫలితం వస్తుందన్నారు. సచివాలయ పరిధిలో పనిచేసే వాలంటీర్లే జగనన్న ప్రభుత్వానికి సైనికులని ప్రజా ప్రతినిదులకు ఏది సౌకర్యం వాలంటీర్లకుందని తెలిపారు. గతంలో ఏదైనా సంక్షేమ పథకం లబ్ధి చేకూరాలంటే ప్రజా ప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యుల వద్దకు వెళ్లేవారని అయినా 1, 2 ఇచ్చే వారని ప్రస్తుతం అన్ని సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారానే జరుగుతున్నాయన్నారు. వ్యవసాయశాఖ తరుపున అన్ని పథకాలు వివరించారు.కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ చెంద్రాయుడు, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భూపేష్

జమ్మలమడుగు, జులై 17, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మున్సిపాలిటీలోని నాగలకట్టవీధిలో చౌడేశ్వరిదేవాలయంలో చౌడమ్మతల్లి పుట్టిన రోజు సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాయన ఆయన ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, రాయల్ కిరణ్, సునీల్ గుప్తా, తిరుమలదాస్, తిరుమలకొండు, లక్ష్మీనారాయణ, సురేష్, జగదీష్, శ్రీధర్‌రెడ్డి, శంకర్, కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి జగనన్న సురక్ష పథకం

**పంజం, ధ్వజారెడ్డి**



రైల్వేకోడూరు రూరల్, జులై 17 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతికి ప్రత్యేక కార్యక్రమం జగనన్న సురక్షను ఏర్పాటు చేశారని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని కె.బుడుగుంటపల్లె, విపిఆర్ కండ్రిక గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న సురక్ష పథకం ఒక అద్భుత ప్రక్రియ అన్నారు. గతంలో పథకాలు అందనివారికి ఇదొక సువర్ణ అవకాశమన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో దళిత, బడుగు, బలహీనవర్గాలకు జగనన్న సురక్ష చక్కటి మంచి పథకమని అన్నారు. ముఖ్యంగా ఈ పథకం ద్వారా కోట్లాది మంది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం విపిఆర్ కండ్రిక గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.బుడుగుంటపల్లె సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బత్తిన గంగయ్య, యజ్ఞం చంద్రశేఖర్, సుధాకర్‌రాజు, తహశీల్దారు రామ్మోహన్, ఎంపిడిఒ ఎ.జాషువా, రమేష్‌వర్మ, కాంతమ్మ, సుదర్శన్‌రాజుతో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థులు పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డిలను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# జగన్ పాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

వేంపల్లె, జూలై 17, ప్రభాతవార్త :



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ప్రభుత్వ బడులు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయని, ప్రైవేటు బడులు కళకళలాడుతున్నాయని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కాంగ్రెస్ నాయకు లు సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, వంట ఏజన్సీ నిర్వాహకులతో మాట్లాడారు.

# 20న ప్రొద్దుటూరులో రాష్ట్ర మంత్రులచే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి**

ప్రొద్దుటూరు, జూలై 17 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరులో ఈనెల 20న రాష్ట్ర హెూం శాఖ మాత్యులు తానేటి వనిత జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఎంపీ అవినాష్ రెడ్డి చేతులమీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో అమృత పథకం ద్వారా నిర్మించిన త్రాగునీటి ట్యాంకును పరిశీలించి ట్రయల్ రన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్య అధికంగా ఉందని గత పాలకులు సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన దాఖలాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే అమృత్ పథకం ద్వారా 120 కోట్లతో మైలవరం నుండి ప్రొద్దుటూరు కు పైపులైన్ల సహాయంతో రాగు నీటిని అందించే పనులను పూర్తి చేసి ఈనెల 20న రాష్ట్ర మంత్రులచే ప్రజలకు అంకితం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే నాలుగు కోట్లతో అత్యంత ఆధునికంగా నిర్మించిన గాంధీ పార్కును ప్రారంభిస్తున్నామన్నారు ప్రజాభిప్రాయం కనుగుణంగా ఆట వస్తువులు ఓపెన్ ఆడిటోరియం లాంటి సౌకర్యాలతో ప్రవేశ రుసుము ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు అలాగే మైదుకూరు రోడ్డును నాలుగు కోట్లతో స్మార్ట్ స్ట్రీట్ గా అభివృద్ధి చేసేందుకు మంత్రులచే పనులు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే కొంతకాలంగా మనసులో దాగి ఉన్న అన్నదాన కార్యక్రమాన్ని రాచమల్లు వారి రాజన్న భోజనం పేరుతో ప్రతిరోజు 2000 మంది పైన భోజన వసతి కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని మంత్రులు ప్రారంభిస్తారు అన్నారు. భోజనం అందించడంలో ఎలాంటి సెలవు దినాలు లేకుండా 360 రోజులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు తోటి పార్టీ నాయకులు స్నేహితుల సహకారంతో 11 సంవత్సరాల పాటు ఈ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించాలన్న ఆకాంక్షను ఆయన వెలిబుచ్చారు. కార్యక్రమానికి ప్రొద్దుటూరు ప్రజలను అందరినీ ఆత్మీయంగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ కమల్ భాష కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ మున్సిపల్ బి డి ఈ దస్తగిరి ఎఇ దస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత గ్రామాలకు ఫ్రిజ్‌లు వితరణ




రాజంపేట అర్బన్, జులై 17 ప్రభాతవార్త

వరదబాధిత గ్రామాలకు ఎపిఎన్‌ఆర్‌పిఎస్ కువైట్ విభాగం 6 కూలర్ ఫ్రిజ్‌లను వితరణ చేసింది. ఈ మేరకు సోమవారం పులపత్తూరు సచివాలయంలో వాటిని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఏకిరిపల్లె, పులపత్తూరు, తొగురుపేట, మందపల్లె, గుండ్లూరు గ్రామాలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు ఎపిఎన్‌ఆర్‌పిస్ కూలర్ ఫ్రిజ్‌లను అందజేయడం సంతోషమన్నారు. కార్యక్రమంలో పులపత్తూరు సర్పంచ్ జగన్, ఎపిఎన్‌ఆర్‌పిఎస్ కువైట్ ప్రతినిధులు మహేశ్వర్‌రెడ్డి, ఇలియాస్, వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డి, సురేష్‌రెడ్డి, హనుమంతురెడ్డి, స్థానిక వైకాపా నేతలు బీము సుబ్బారెడ్డి, మధుయాదవ్, మధురాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి


**– ఎమ్మెల్యే డా॥ సుధ**



అట్లూరు, జూలై 17 ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందేలా చూడాలని ఎమ్మెల్యే డా॥ సుధ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డా॥ సుధ పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలలో లబ్ధిపొందిన వారిని అప్యాయంగా పలకరిస్తూ లబ్ధి పొందిన మొత్తాలను వివరిస్తూ లబ్ధిదారులకు మళ్లీ జగనన్నను ఆదరించాలంటూ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జగనన్న సురక్ష పథకంలో భాగంగా వివిధ రకాల ధృవీకరణ పత్రాలను గడప గడపలో పంపిణీ చేశారు. మాడపూరులో నిర్వహించిన జగనన్న సురక్ష సమీక్ష సమావేశంలో పాల్గొని స్థానికులకు ధృవపత్రాలను అందజేయడం జరిగింది.కార్యక్రమంలో తహసీల్దారు శ్రీవాణి, ఎంపీడీవో సుజాత, మండల సొసైటీ అధ్యక్షులు ముడమాల ప్రభాకర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు అందూరి రామకృష్ణా రెడ్డి, మాధవరెడ్డి, పోతిరెడ్డి రెడ్డెయ్య, మండల ఉపాధ్యక్షులు గాజువాక సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, మన్యం గంగిరెడ్డి, కన్వీనర్ మల్లిఖార్జున రెడ్డి, సర్పంచ్ శ్యామలమ్మ, కామసముద్రం సర్పంచ్ రాజవోలు వెంకటసుబ్బారెడ్డి, చిన్న మునిరెడ్డి, రమణారెడ్డి, వైసీపీ కార్యకర్తలు, వైసీపీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుష్ట శిక్షణకే అమ్మవారు ఆవిర్భావం



గాలివీడు, జూలై 17 ప్రభాతవార్త :

కలియుగంలోని దుష్టుల శిక్షించుట కొరకే జగన్మాత ఆదిపరాశక్తి అయిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారు ఆవిర్భవించిందని వేద పండితులు సుబ్రహ్మణ్యం శర్మ పేర్కొన్నారు. సోమవారం ఆషాఢ మాసం అమావాస్య పర్వదినం నాడు శ్రీ చౌడేశ్వరి దేవత ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పూలకుంట చౌడేశ్వరి దేవత ఆలయంలో ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే అమ్మవారి మూలవిరాట్ మూర్తికి పలు అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరింపచేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవత ఆషాఢ అమావాస్య రోజున నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం నందు ఆవిర్భవించిందని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలందరూ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు భక్తాదులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రయాణికుల సౌకర్యార్థమే ఆర్టీసిలో ఏసి బస్సులు

**ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఛైర్మెన్ మల్లికార్జునరెడ్డి**

మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :



ప్రయాణీకుల సౌకర్యర్థమే ఆర్టీసిలో ఏసి బస్సులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా, కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ మల్లికార్జున రెడ్డిలు తెలిపారు. సోమవారం ఆర్టీసి టూ డిపో పరిధిలో మదనపల్లె–తిరుపతి నాన్‌స్టాప్ ఏసి ఎలక్ట్రికల్ బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఛైర్మెన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టీసి సంస్థను ప్రభుత్వంలోకి విలీనం చేసి ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం జరిగిందన్నారు. గతంలో ఆర్టీసి నష్టాల్లో ఉండేవన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఆర్టీసి అన్ని విధాల నష్టపోయిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసిని విలీనం చేసి సంస్థను లాభాలవైపు పయనించేలా చర్యలు తీసుకొన్నారన్నారు. నెలకు ఆర్టీసిలో రూ.290కోట్లు వేతనాల రూపంలో ప్రభుత్వం చెల్లిస్తొందన్నారు. ఆర్టీసి ఉద్యోగులు కూడా సంస్థను లాభాల వైపు పయనించేలా కృషి చేయాలన్నారు. గత కరోనాలో ఆర్టీసి తీవ్రంగా నష్టపోయిందని గుర్తు చేశారు. ఆర్టీసిలో పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ కూడా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మెన్ విజయానందరెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, ఈడి వెంకటేశ్వర్‌రావు, డిపిఓలు రాము, జయచంద్రారెడ్డి, డిపో మేనేజర్లు నిరంజన్, వెంకటరమణారెడ్డి, ఆర్టీసి ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వాసవి మాతకు విశేష పూజలు

బద్వేలు అర్బన్, జూలై 17 ప్రభాతవార్త :



ఆషాఢ మాసం పురస్కరించుకొని చివరి రోజు సోమవారం శ్రీ వాసవీ కన్యక పరమేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు వాసవీ అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు జన్మదిన సందర్భంగా వాసవీ మాత అమ్మవారి సన్నిధిలో ఆలయ పూజారి సుబ్రమణ్యం మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు కె.వి.సుబ్బారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఎస్ఐ అబ్దుల్ జహీర్**


నందలూరు, జులై 17 ప్రభాతవార్త



నందలూరు మంలడలంలోని బస్టాండు కూడలిలో సోమవారం స్థానిక పోలీసుస్టేషన్ ఎస్ఐ అబ్దుల్‌జహీర్ వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై వచ్చే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరిచారు. అలాగే వాహనాలకు సంబంధించిన పత్రాలు, లైసెన్స్, ఫొల్యూషన్, హెల్మెంట్, డ్రైవర్ సీటు బెల్టులు తప్పనిసరిగా వాడాలన్నారు. బస్టాండు వాహనాలకు ఫిక్కు అంతరాయం లేకుండా పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

# సరుకుల సరఫరాకు టెండర్లు

రాయచోటి టౌన్, జులై 17ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంనకు అవసరమగు నిత్య పూజల సరుకులు లడ్డు, నైవేద్యం సరుకులు, అభిషేక సామాగ్రి, నిత్య అన్నదానం సరుకులు సప్లై చేయుటకు దేవస్థానం కార్యాలయం నందు ఉంచబడిన టెండర్ బాక్స్‌లో 26వ తేదీ సాయంత్రం 4 గంటల లోపల వేయాలని ఆలయ ఛైర్మెన్ విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిలు తెలిపారు. టెండర్ వెయ్యదలచిన వారు తప్పనిసరిగా తమ షాపు జిఎస్టీ, మూడు సంవత్సరాలు ఇన్కమ్ ట్రాక్స్ రిటర్న్ తప్పనిసరిగా జత చేసి రూ.1,00,000లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం రాయచోటి పేరిట డిడి తీసి టెండర్ నందు సమర్పించాలన్నారు. అట్లు చేయని యెడల మీరు వేసిన టెండర్ తిరస్కరించబడుతుందని తెలిపారు.

# ఇంటికి తాళం వేశారంటే... కన్నం పడినట్లే!

**చూసేందుకు జానెడు కుర్రాడు.. చాకచక్యంగా చోరీలు : పట్టుకొని రిమాండ్‌కు పంపిన పోలీసులు**

బద్వేలు, జూలై 17 ప్రభాతవార్త :

చూసేందుకు కుర్రాడు జానెడు ఉన్నా అతను కన్నేశాడంటే ఆ ఇల్లు కొల్లుగొట్టాల్సిందే. పగలు, రాత్రి తేడా ఉండదు. సమయానుకూలంగా నిఘా పెట్టి ఆ ఇంటికి కన్నంపెట్టి చోరీకి యత్నించే కుర్రాడి గురించి తెలుసుకుంటే ఆశ్చర్యపోవాల్సిందే. ఇంటికి తాళం వేసి ఎక్కడికైనా వెళ్ళామంటే ఖచ్చితంగా అతని నిఘా ఆ ఇంటిపై ఉంటుంది. ఈ మధ్య వరుస చోరీలలో ఆ కుర్రాడి పాత్ర ఉండడంతో పోలీసులు చాకచక్యంగా పట్టుకొని రిమాండ్‌కు పంపారు. పిట్ట కొంచెం.. కూత ఘనం... అనే సామెత విన్నాం. అంత కన్నా దారుణమైన వాడు ఈ కుర్రాడు. ఎన్నో చోరీలకు పాల్పడి పోలీసులకు అనేక మార్లు చిక్కి మైనరు అయినందున కేసు పెట్టేందుకు కూడా వీలు లేకుండా పోవడంతో తేలిగ్గా తీసుకోవడం వలన కుర్రాడు నిఘా పెట్టి చోరీలకు పాల్పడుతున్నాడు. ఈ మధ్య కాలంలో సిద్దవటం రోడ్‌లోని పెద్ద మసీదు వెనుక వైపున సాయంత్రం 4 గంటలకు చోరీ చేసి 2 లక్షల రూపాయలు నగదు అపహరణకు యత్నించాడంటే ఎంత ఘనుడో అర్థమవుతుంది. పట్టపగలే చోరీకి పాల్పడ్డాడంటే ఎంత కరుడుగట్టిన వ్యక్తి అనేది స్పష్టంగా కనపడుతుంది. అయితే పోలీసులు కూడా అతి తక్కువ సమయంలోనే 4 గంటల లోపే చేదించి ఒక ప్రాంతంలో దాక్కుని ఉన్న కుర్రాడిని తీసుకువచ్చి కేసు పెట్టి రిమాండ్‌కు పంపారు. దీనిని బట్టి చూస్తుంటే ఆ కుర్రాడు మళ్ళీ బయటికి వస్తే మాత్రం బద్వేలులో ఏ చోరీ జరిగిన ఆ కుర్రాడి పాత్ర ఉంటుందని చెప్పకనే చెబుతున్నారు పోలీసులు. దొంగతనాలు చేయడంలో వాడికి వాడే సాటి. చూసేందుకు ఖచ్చితంగా 4 అడుగులు కూడా ఉండడు. వయసు చూస్తే చాలా చిన్న వయసు. కానీ వాడు చేసే పని మాత్రం చాలా పెద్దది. అమాయకంగా కన్పిస్తూ ఆయా ప్రాంతాలలో తిరుగుతూ నిఘా పెట్టి ఇంటికి తాళం వేసిన వెంటనే పరిసరాలను అనుకూలంగా చేసుకొని చోరీకి పాల్పడుతాడు. ఈ కుర్రాడిపై పోలీసుల నిఘా ఉనా ్న కూడా సవాల్ చేస్తూ చోరీలు చేసేవాడు. గతంలో ఎన్నో మార్లు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మందలించినా ఫలితం లేకుండా పోతుంది. విన్నట్టే విని మళ్ళీ చోరీలకు యత్నించడం అతనికి అలవాటు. ఇలా వరుస చోరీలపై పోలీసులు కూడా నిఘా పెంచడంతో వారికి చిక్కినప్పటికీ అతని వద్ద కొంత సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. కానీ అతను బయటికి వస్తే మాత్రం పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందేనని పోలీసులు చెప్పకనే చెబుతున్నారు. ఎందుకంటే అతను చూసేందుకు దొంగగా కనపడడు. చోరీ చేసేంత వయసూ కాదు. అలాంటి అమాయకమైన వ్యక్తిగా సమాజంలో తిరుగుతూ చోరీలకు పాల్పడుతుంటాడు. ప్రస్తుతం ఆ కుర్రాడిని రిమాండ్‌కు పంపడంతో జైలుకు వెళ్ళాడు. తిరిగి బయటికి వస్తే మాత్రం యధాతథంగా చోరీలకు పాల్పడుతాడని కుర్రాడిని క్రూరంగా ఎక్కడికైనా పంపాలని పట్టణ వాసులు పోలీసులను వేడుకుంటున్నారు.